Aruna Bhumi Telugu Daily

RNI APTEL/25/A1236

# అరుణభూమి

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు  సంపుటి : 01  సంచిక : 223,  ఎడిటర్ : ఆర్ చంద్రశేఖర్ రావు  పేజిలు : 08,  వెల రూ. 2 రూ/  గురువారం 29 -01 - 2026




## జగన్ హయాంలో భూములు దోచుకున్నారు


అరుణభూమి దినపత్రికకు

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన అరుణభూమి తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309


## విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది



- వెలుతురు సమస్యే ప్రమాదానికి కారణం : కేంద్రమంత్రి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశ విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం మిగతా 2లో

## వారి ద్వారానే రెండు ప్రభుత్వాల మధ్య

# తేడా చూపిస్తాం

'రాష్ట్రం ఒక జంగిల్ రాజ్'

కూటమి ప్రభుత్వంలో ఆటవిక రాజ్యం

విచ్చలవిడితనం, హద్దులేని బరితెగింపులు నిత్యకృత్యం

అన్ని వ్యవస్థలూ దారుణంగా నిర్వీర్యం

- విద్య, వైద్య, వ్యవసాయ రంగాలు పతనం
- యథేచ్ఛగా అమలులో రెడ్‌బుక్ రాజ్యాంగం
- అడ్డగోలుగా అక్రమ కేసులు, అరెస్టుల పర్వం
- చంద్రబాబు అన్యాయమైన పాలనను ఎండగట్టాలి
- ఆ దిశలో కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలి
- మన పాలన, చంద్రబాబు పాలన మధ్య తేడా చెప్పాలి
- దానిపై ప్రతి ఇంట్లోనూ చర్చ జరిగేలా చూడాలి
- జగన్ 2.0లో కార్యకర్తలకు అత్యధిక ప్రాధాన్యం
- క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలదే కీలక పాత్ర
- పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి సమావేశమయ్యారు
- ఏలూరు నియోజకవర్గంతో ఈ తరహా సమావేశాలు మొదలు కాగా, రెండో సమావేశం భీమవరం నియోజకవర్గ కార్యకర్తలతో జరిగింది.
- మనమంతా చూస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి దాదాపు రెండేళ్లు. ఫిబ్రవరి 11న మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు.



తాడేపల్లి:పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజకవర్గ వైయస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలతో, పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి మిగతా 2లో

అన్ని హామీలు అమలు చేశాం. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూశాం. విపరీతంగా ప్రచారం చేశారు. చివరకు ఇంటింటికీ బాండ్లు కూడా పంపారు. దానిపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సంతకాలు చేశారు.

## పేర్ని నానిపై మరో కేసు నమోదు



- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని(వెంకట్రామయ్య)పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు ఆపడం లేదు. తాజాగా ఆయనపై మరో కేసు నమోదు చేయించింది.
- చంద్రబాబు, పవన్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే అందుకు కారణమని పోలీసులు చెబుతున్నారు.

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని(వెంకట్రామయ్య)పై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు ఆపడం లేదు. తాజాగా ఆయనపై మరో కేసు నమోదు చేయించింది. మిగతా 2లో

## బంగ్లాదేశ్ - చైనా మధ్య కీలక ఒప్పందం

ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక దేశాలు ఆధునిక ఆయుధ వ్యవస్థలు, నిఘా సాంకేతికతలు, అంతర్జాతీయ సైనిక కూటముల్లో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.



ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో అనేక దేశాలు ఆధునిక ఆయుధ వ్యవస్థలు, నిఘా సాంకేతికతలు, అంతర్జాతీయ సైనిక కూటముల్లో మిగతా 2లో

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న ఛార్టెడ్ ఫ్లైట్ ఘోర ప్రమాదానికి గురైంది.



మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న ఛార్టెడ్ ఫ్లైట్ ఘోర ప్రమాదానికి గురైంది. బారామతిలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తుండగా ఫ్లైట్ కూలిపోవడంతో భారీ మంటలు మిగతా 2లో

## ట్రంప్ కే ఇష్టం లేదు!

వాన్స్, నవారోకు కూడా

భారత్‌తో ఒప్పందంపై రిపబ్లికన్ సెనేటర్ క్రూజ్ వ్యాఖ్యలు

వెలుగులోకి ప్రైవేట్ సంభాషణల టేప్



వాషింగ్టన్: భారత్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కే ఇష్టం లేదంటూ టెక్సాస్ సెనేటర్ టెడ్ క్రూజ్ బాంబు పేల్చారు. మిగతా 2లో

## ల్యాండ్ టైటిలింగ్ అత్యంత దుర్మార్గమైన చట్టం



- ధర్మాన ప్రసాదరావు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గు చేటు: సోమిరెడ్డి
- 'వైసీపీ హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత దుర్మార్గమైన చట్టం.
- దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్‌రెడ్డి లాక్కునే ప్రయత్నం చేశారు' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు

'వైసీపీ హయాంలో తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అత్యంత దుర్మార్గమైన చట్టం. దీని ద్వారా సామాన్య ప్రజల ఆస్తి హక్కులను జగన్‌రెడ్డి లాక్కునే ప్రయత్నం చేశారు' అని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో మిగతా 2లో

## 35 ఎజెండా అంశాలకు

# కేబినెట్ ఆమోదం

అజిత్ పవార్ మృతిపై ఏపీ కేబినెట్ సంతాపం

మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి

వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది.

- ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు వేదికైంది.
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా మొత్తం 35 అజెండా అంశాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.
- వైద్య రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, పిడుగురాళ్ల వైద్య కళాశాలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.
- ఈ నిర్ణయంతో ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.
- రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రివర్గం విస్తృతంగా చర్చించింది
- మహారాష్ట్రలోని బారామతి వద్ద ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురైంది.
- ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు ఆయనతో ప్రయాణిస్తున్నవారు మరణించారు. ఈ ఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి సహా ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు ఇతర మంత్రులు సంతాపాన్ని ప్రకటించారు.
- శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ చేయాలని, అలాగే పలమనేరులో లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.
- క్రీడాకారులను ప్రోత్సహించే క్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత, అథ్లెట్ జ్యోతి యర్రాజికి విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలాన్ని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది.



టీటీడీలో పోస్టుల అప్‌గ్రేడేషన్, పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడనున్నాయి.

ఏపీ మంత్రివర్గ సమావేశం ముగిసింది. సమావేశం సందర్భంగా 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పీపీపీ పద్ధతిలో పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ అభివృద్ధికి కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి రూ.4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి ఆమోదం తెలిపింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది.రాష్ట్ర వ్యాప్తంగా ఆయా సంస్థలతో పాటు.. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్?స్టార్ రిసార్ట్ కోసం భూమి కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అర్జున అవార్డు గ్రహీత జ్యోతికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించింది. మిగతా 2లో

## వేలల్లో ఉన్న ధరలు లక్షల్లోకి చేరుకున్నాయి.



- విశాఖలో భూ దోపిడీ... బాలకృష్ణ అల్లుడి వర్సిటీపై బొత్స సంచలన ఆరోపణలు
- విశాఖలో భూములవిలువ విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. అయితే అటు ప్రభుత్వం సైతం ఈ ఉక్కు నగరాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తోంది.
- ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది.

విశాఖలో భూములవిలువ విపరీతంగా పెరిగిన విషయం తెలిసిందే. అయితే అటు ప్రభుత్వం సైతం ఈ ఉక్కు నగరాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేస్తోంది.ఇప్పటికే భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు మిగతా 2లో

## సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలి

అజిత్ పవార్ మృతిపై పవన్ కల్యాణ్ సంతాపం..

- కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో పవన్ భేటీ.. కీలక అంశాలపై చర్చ
- డ్రగ్స్ నియంత్రణపై కఠిన చట్టం: జనసేన
- ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు.
- ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తో పవన్ సమావేశమయ్యారు.



ఢిల్లీ పర్యటనలో భాగంగా ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా కేంద్ర రైల్వే, సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ తో పవన్ సమావేశమయ్యారు. మిగతా 2లో

## ధాన్యం ఉత్పత్తుల్లో ప్రపంచంలో భారత్ నంబర్ వన్



- పార్లమెంట్ లో 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి.
- ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశాలకు హాజరయ్యారు.
- పేదరికం నుంచి 25 కోట్లమందికి విముక్తి

పార్లమెంట్ లో 2026-27 వార్షిక బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు, మిగతా 2లో

## యువతకు అవకాశం ఇవ్వాల్సిన అవసరముంది

పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు

- రాష్ట్ర అభివృద్ధికి కనీసం 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని సూచన
- పార్టీ నేతలు అలక వీడి, ఐక్యంగా పనిచేయాలని పిలుపు
- శిక్షణ తరగతుల్లో నిత్య విద్యార్థిలా వెనుక కూర్చుని పాఠాలు విన్న లోకేశ్
- యువగళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా పార్టీ కార్యాలయంలో వేడుకలు



టీడీపీ బలోపేతం అయ్యేందుకు పార్టీలో యువతకుఅవకాశం ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు.టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరుగుతున్న పార్లమెంటరీ కమిటీల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. మిగతా 2లో

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్: ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక
గురువారం 29-01-2026

## బంగ్లాదేశ్ - చైనా మధ్య కీలక ఒప్పందం

భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.ఈ క్రమంలో దక్షిణాసియాలో కూడా సైనికీకరణ ధోరణి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మార్పుల ప్రభావానికి బంగ్లాదేశ్ కూడా మినహాయింపు కాదు. దేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించుకోవడం, వ్యూహాత్మక స్వయం నిర్ణయాధికారాన్ని బలోపేతం చేసుకోవడం దిశగా ఆ దేశం పలు కీలక చర్యలు చేపడుతోంది.ఈ నేపథ్యంలో చైనా–బంగ్లాదేశ్ మధ్య కుదిరిన తాజా రక్షణ ఒప్పందం భారత్ భద్రతా ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. బంగ్లాదేశ్ వైమానిక దళం చైనా ప్రభుత్వ రంగ సంస్థ అయిన చైనా ఎలక్ట్రానిక్స్ టెక్నాలజీ గ్రూప్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ (జజుజ)తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ప్రకారం బంగ్లాదేశ్‌లో డ్రోన్‌లు తయారీ, అసెంబ్లీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత సాంకేతికతను బంగ్లాదేశ్‌కు బదిలీ చేయనున్నారు.

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

చెలరేగాయి.ప్రమాదంలో అజిత్ పవార్ (66) సహా ఆరుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ప్రకటించింది. మృతుల్లో ఇద్దరు పైలట్లు ఉన్నట్లు తెలిపింది. బారామతిలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనేందుకు వెళ్తుండగా.. ఛార్టెడ్ ఫ్లైట్ లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేస్తున్న సమయంలో విమానం క్రాష్ అయినట్లు తెలుస్తోంది. బుధవారం ఉదయం 8.45 గంటలకు విమానం కూలిపోగా వెంటనే భారీ మంటలు చెలరేగి.. అందులో ప్రయాణిస్తున్నవారంతా అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అజిత్ పవార్ మరణవార్త తెలుసుకున్న ఆయన కుటుంబ సభ్యులు ఢిల్లీ నుంచి బారామతికి బయల్దేరారు. అజిత్ పవార్ మృతిపట్ల మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్, ఇతర మంత్రులు దిగ్భ్రాంతి చెందారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## ట్రంప్ కే ఇష్టం లేదు!

ఆయన అధికార రిపబ్లికన్ పార్టీ నేతే కావడం విశేషం! అంతేగాక ఈ విషయమై ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారోలది కూడా అదే వైఖరి అని ఆయన చెప్పుకొచ్చారు. పారటకి విరాళాలిచ్చే దాతలతో భేటీ సందర్భంగా క్రుజ్ చేసినట్టు చెబుతున్న వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియో టేపులు ఇప్పుడు కలకలం రేపుతున్నాయి. 2025 జూన్ నాటి ఆ టేపులను ఉటంకిస్తూ అమెరికాకు చెందిన మీడియా సంస్థ ఆక్సియోస్ తాజాగా ఈ మేరకు కథనం వెలువరించింది. అమెరికాతో వాణిజ్య ఒప్పందం చాలాకాలంగా పెండింగ్‌లోనే ఉన్న విషయం తెలిసిందే. దానిపై ఇరుదేశాల నడుమ అత్యున్నతాధికారుల స్థాయిలో పలు దఫాలుగా చర్చలు జరిగినా తుది నిర్ణయం, ఒప్పందం మాత్రం ఇప్పటికీ జరగలేదు. ట్రంప్ భేషజాలకు పోవడం వల్లే ఈ ఒప్పందం ఆగిపోయిందనే అర్థంలో అమెరికా వాణిజ్య మంత్రి హెూవార్డ్ లుట్నిక్ ఇటీవలే వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. "నిజానికి ఆ ఒప్పందం ఎప్పుడో దాదాపుగా తుదిరూపునకు వచ్చింది. అయితే దానికోసం ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా తనతో ఫోన్లో మాట్లాడాలని ట్రంప్ ఆశించారు. అలా జరగకపోవడం వల్లే ఒప్పందాన్ని పక్కన పెట్టారు"అని లుట్నిక్ చెప్పుకొచ్చారు. క్రుజ్ వ్యాఖ్యలు కూడా దాన్ని బలపరిచేలానే ఉండటం విశేషం. భారత్ పై ట్రంప్ అత్యధికంగా 50 శాతం టారిఫ్?లు వేయడం, దాంతో ఇరుదేశాల నడుమ ఉద్రిక్తత నెలకొనడం తెలిసిందే. అమెరికాతో సంబంధాలు కూడా కొంతకాలంగా తిరోగమన బాట పట్టాయి. ఆడియో టేపుల ప్రకారం, భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదరకపోవడానికి కారణం ఎవరని ఒక దాత క్రుజ్‌ను అడిగారు. 'నవారో, వాన్స్. కొన్నిసార్లు ట్రంప్ కూడా"అని ఆయన బదులిచ్చారు. ప్రపంచ దేశాలపై ట్రంప్ గతేడాది ఏప్రిల్‌లో ఎడాపెడా టారిఫ్‌లు విధించడం తెలిసిందే. అది సరికాదని, వాటిని వెనక్కు తీసుకోవాలని ఎంత నచ్చజెప్పినా ఆయన వినలేదని క్రుజ్ చెప్పారు.

## ల్యాండ్ టైటిలింగ్ అత్యంత దుర్మార్గమైన చట్టం

ఆయన విలేకరులతో మాట్లాడారు. 'దుర్మార్గమైన చట్టాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయాలని కోరుతూ వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు కేంద్రానికి లేఖ రాయడం సిగ్గు చేటు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. కేంద్రం... ప్రభుత్వ అధికారులను నియమించమంటే... 'ఏ వ్యక్తినైనా...' అనే పదాన్ని చేర్చి తమకు అనుకూలంగా ఉండే విశ్రాంత అధికారులతో పేదల భూములు కబ్జా చేసేందుకు వైసీపీ సిద్ధమైంది. వైసీపీ తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ బ్రిటీష్ కాలం నాటి నిబంధనల కంటే దారుణంగా ఉంది' అని సోమిరెడ్డి అన్నారు.ఏపీ రాజకీయాల్లో యువగళం యాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్రను చేపట్టి మూడు సంవత్సరాలు పూర్తికావొస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు శుభాకాంక్షలను తెలియజేశారు. రాష్ట్రాన్ని నియంతృత్వ పాలన నుంచి విముక్తం చేసేందుకు యువనేత నారా లోకేశ్ బాబు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా 'యువగళం' పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారన్నారు.

## వేలల్లో ఉన్న ధరలు లక్షల్లోకి చేరుకున్నాయి.

పలు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. దీంతో ఈ నగరంలో భూముల విలువలకు ఒక్కసారిగా రెక్కలు వచ్చాయి. వేలల్లో ఉన్న ధరలు లక్షల్లోకి చేరుకున్నాయి. ఇక ఎకరాలైతే కోట్లలోకి వెళ్లిపోయాయి. నగరం నాలుగు వైపులా కూడా భూముల ధరలు భగ్గుమంటున్నాయి. ఈ నేపథ్యంలో భూ కబ్జాలు కూడా విపరీతమయ్యాయి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు కొందరు గద్దల్లా వాలిపోతున్నారు. తమదని బోర్డు పెట్టేస్తున్నారు.అటు ప్రైవేటు వ్యక్తులే అనుకుంటే ప్రభుత్వంలో ఉన్న పెద్దలు సైతం కబ్జాలకు పాల్పడుతున్నారంటూ విశాఖ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. గత ఐదేళ్లలోనూ విశాఖలో భూములు కబ్జాలు జరిగినప్పటికీ ప్రస్తుత అధికార పార్టీ నేతలపై సంచలన ఆరోపణలు చేస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖలో గీతం యూనివర్సిటీ భూములు కబ్జా చేసిందని ఆరోపించారు. రూ. 5 వేల కోట్ల విలువైన భూములను గీతంకు ప్రభుత్వ పెద్దలు కట్టబెట్టారని వ్యాఖ్యానించారు. ఈ భూములను తాము పరిశీలిస్తామని, శుక్రవారంన విశాఖలో నిరసన చేపడతామని చెప్పారు. విశాఖలో ప్రభుత్వ పెద్దల నుంచి భూములను రక్షించాలని గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తామని ఎమ్మెల్సీ బొత్స హెచ్చరించారు.

## పేర్ని నానిపై మరో కేసు నమోదు

చంద్రబాబు, పవన్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడమే అందుకు కారణమని పోలీసులు చెబుతున్నారు. నూజివీడులో జరిగిన వైఎస్సార్ విగ్రహావిష్కరణ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌లపై పేర్ని నాని విమర్శలు గప్పించారు. అయితే రాజకీయ విమర్శలను.. దూషణలుగా పేర్కొంటూ టీడీపీ నేతలు మచిలీపట్నంలోని ఇనగుదురుపేట పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన వ్యాఖ్యలు వైషమ్యాలు రెచ్చగొట్టేలా ఉన్నాయంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో బీఎన్‌ఎస్ సెక్షన్లు.. 196 (1), 353 (2), 351 (2), 352 కింద కేసు నమోదు అయ్యింది.ఈ పరిణామంపై వైఎస్సార్‌సీపీ తీవ్రంగా మండిపడుతోంది. ఇది ముమ్మాటికీ అక్రమ కేసు కిందకు వస్తుందని చెబుతోంది. కూటమి నేతలు అభ్యంతకర వ్యాఖ్యలు చేస్తున్నా.. అరాచకాలకు పాల్పడుతున్నా.. వైఎస్సార్‌సీపీ ఎన్ని ఫిర్యాదులు చేస్తున్నా పట్టించుకోని పోలీసులు టీడీపీ నేతల ఫిర్యాదునకు సత్వరమే స్పందించడమేంటని నిలదీస్తోంది. ఇదిలా ఉంటే.. పేర్ని నానిపై కూటమి కక్ష సాధింపులకు దిగడం ఇదేం తొలిసారి కాదు. గతంలో రేషన్? బియ్యం కేసుతో పాటు సీఐ యేసు బాబుతో పీఎస్?లోనే గొడవకు దిగారని, మంత్రి అనగాని ప్రసాద్?ను అవమానించారని.. ఇలా రకరకాల కేసులతో ఇబ్బంది పెట్టాలని చూసింది.

## విమానయాన రంగం అద్భుతమైన వృద్ధిని సాధిస్తోంది

వేదికగా జరుగుతున్న ఆసియాలోనే అతిపెద్ద విమానయాన ప్రదర్శన వింగ్స్ ఇండియా 2026ను కేంద్రమంత్రి బుధవారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ విమానయాన రంగం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందన్నారు. దాన్ని ప్రపంచానికి చాటి చెప్పేందుకు వింగ్స్ ఇండియా ప్రదర్శన గొప్ప వేదికగా నిలుస్తుందన్నారు. "ఇండియన్ ఏవియేషన్: పేవింగ్ ద ఫ్యూచర్ – ఫ్రమ్ డిజైన్ టు డిప్లాయ్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ టు మెయింటెనెన్స్, ఇంక్లూసివిటీ టు ఇన్నోవేషన్, అండ్ సేఫ్టీ టు సస్టెనబిలిటీ" అనే ఇతివృత్తంతో (ఃష్ట్రవఎవ) జరుగుతున్న ఈ వేడుక దేశాన్ని అంతర్జాతీయ ఏవియేషన్ హబ్‌గా మార్చే దిశగా కీలక అడుగు అని ఆయన స్పష్టం చేశారు.నాలుగు రోజుల పాటు కొనసాగే ఈ మెగా ఈవెంట్?లో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశ్రమల దిగ్గజాలు, ఆవిష్కర్తలు, వివిధ దేశాల ప్రతినిధులు భాగస్వాములయ్యారు. ఈ ప్రదర్శనలో భాగంగా అత్యాధునిక విమానాల ప్రదర్శనలు, విమాన తయారీ రంగంలో భారత్ సాధించిన ప్రగతి, భవిష్యత్తు భాగస్వామ్యాల గురించి చర్చించనున్నారు. ముఖ్యంగా విమానాల నిర్వహణ , సుస్థిర విమానయాన ఇంధనం, డ్రోన్ సాంకేతికత వంటి కీలక అంశాలపై ఈ సదస్సు దృష్టి సారించనుంది. దేశీయంగా తయారీ రంగాన్ని బలోపేతం చేస్తూనే, పౌర విమానయాన రంగాన్ని సామాన్యులకు మరింత చేరువ చేయడమే లక్ష్యమని కేంద్రమంత్రి అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశం తన సత్తాను గ్లోబల్ మార్కెట్‌లో చాటుతోందని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.మహారాష్ట్రలోని బారామతిలో జరిగిన ఘోర విమాన ప్రమాదంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ సహా ఐదుగురు మరణించడం దేశానికి తీరని లోటని కేంద్రమంత్రి పేర్కొన్నారు.

## జగన్ హయాంలో భూములు దోచుకున్నారు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలపై ఉన్న రాజముద్రను చూసి వైసీపీ నాయకులు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. భూమి రీసర్వే పేరుతో జగన్ రెడ్డి చేసిన దోపిడీలు, దుర్మార్గాలు, అక్రమాలు ప్రజలు మర్చిపోలేదని అన్నారు. బుధవారం కడపలో మాధవీరెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను జగన్ రెడ్డి వేల ఎకరాలు దోచుకున్నారని మాధవీరెడ్డి ఆరోపణలు చేశారు. భూ సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మ వేయడానికి రూ.650 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు.

# 35 ఎజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం

డిగ్రీ తర్వాత జ్యోతికి గ్రూప్–1 ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇక, టీటీడీ నెయ్యి కల్తీకి సంబంధించిన సిట్ నివేదికపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైసీపీ నేతల దుష్ప్రచారంపై ప్రధానంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ సిట్ చార్జ్‌షీట్ వేసిన విషయాన్ని అధికారులు కేబినెట్‌కు తెలిపారు.ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం వెలగపూడి సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలకు వేదికైంది.రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా మొత్తం 35 అజెండా అంశాలకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా వైద్య రంగంలో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ, పిడుగురాళ్ల వైద్య కళాశాలను పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయంతో ఈ ప్రాంతంలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి.రాష్ట్రంలోని వివిధ విభాగాల్లో భూ కేటాయింపులు, మౌలిక సదుపాయాల కల్పనపై మంత్రివర్గం విస్తృతంగా చర్చించింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి బదిలీ చేయాలని, అలాగే పలమనేరులో లైవ్ స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటుకు అవసరమైన భూమిని కేటాయించాలని మంత్రివర్గం నిర్ణయించింది. క్రీడాకారులను ప్రోత్సహించే క్రమంలో అర్జున్ అవార్డు గ్రహీత, అథ్లెట్ జ్యోతి యర్రాజికి విశాఖపట్నంలో 500 చదరపు గజాల నివాస స్థలాన్ని ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. నిరుద్యోగులకు తీపి కబురు అందిస్తూ డిగ్రీ పూర్తి చేసిన వెంటనే గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే వినూత్న ప్రతిపాదనకు కూడా మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది.వీటితో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పర్యాటక రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏపీ టిడ్కో ప్రాజెక్టుల కోసం హడ్కో నుండి రూ. 4,451 కోట్ల ప్రభుత్వ రుణ గ్యారెంటీకి మద్దతు తెలిపింది. రాజధాని అమరావతిలో వీధిపోటు కారణంగా ఇబ్బందులు పడ్డ రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించాలని నిర్ణయించింది. పర్యాటక రంగ విస్తరణలో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా నందకోటలో ఫైవ్ స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్ మరియు థీమ్ పార్క్ ఏర్పాటుకు భూములను మంత్రివర్గం కేటాయించింది. టీటీడీలో పోస్టుల అప్‌గ్రేడేషన్, పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయాలు రాష్ట్ర ప్రగతికి దోహదపడనున్నాయి.మహారాష్ట్రలోని బారామతి వద్ద ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం ఘోర ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో పాటు ఆయనతో ప్రయాణిస్తున్నవారు మరణించారు. ఈ ఘటన పట్ల రాష్ట్రపతి, ప్రధానమంత్రి, హోంమంత్రి సహా ఏపీ సీఎం, డిప్యూటీ సీఎంతో పాటు ఇతర మంత్రులు సంతాపాన్ని ప్రకటించారు. ఈ క్రమంలో వెలగపూడిలోని సచివాలయంలో జరుగుతున్న కేబినెట్ సమావేశంలో అజిత్ పవర్ మృతిపై సంతాపం తెలుపుతూ తీర్మానం చేశారు.కేబినెట్ ప్రారంభ సమయంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం విమాన ప్రమాద ఘటన గురించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రస్తావించారు. దీంతో అజిత్ పవార్ సహాయ మరో ఐదుగురు చనిపోవడం పట్ల ఏపీ కేబినెట్ సభ్యులు విచారం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా మాట్లాడుతూ అజిత్ పవర్ తనకు సన్నిహితులని ఆయనతో తనకున్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు. ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణించడంతో తాను దిగ్భ్రాంతికి లోనయ్యానని సీఎం తెలిపారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ మృతి తీరని లోటుగా అభివర్ణించారు. వారి కుటుంబానికి, అభిమానులకు, పార్టీ శ్రేణులకు భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు.మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. దీంతో దేశవ్యాప్తంగా ఆయన మృతికి సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధాని మోడీతో పాటు ప్రముఖులు, రాజకీయనేతలు, మంత్రులు ఇలా అందరూ ఆయన మృతికి నివాళులు అర్పిస్తున్నారు. ఇదే క్రమంలో ఇవాళ ఏపీలోని అమరావతిలో సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం కూడా ఈ దుర్ఘటనపై స్పందించింది.బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మృతిపై ఏపీ క్యాబినెట్ సంతాపం వ్యక్తం చేసిన సంతాపం వ్యక్తం చేసింది. క్యాబినెట్ భేటీ ప్రారంభ సమయంలో అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. అనంతరం ఈ ప్రమాదంలో అజిత్ పవార్ తో సహా ఐదుగురు చనిపోవడంపై క్యాబినెట్ విచారం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు .. అజిత్ పవార్ తో తనకు ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకున్నారు.ముంబై నుంచి బారామతి వెళ్తుండగా జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ మరణంతో దిగ్భ్రాంతికి లోనయినట్లు సీఎం చంద్రబాబు తన కేబినెట్ సహచరులతో వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర రాజకీయాల్లో అజిత్ పవార్ మృతి తీరని లోటని వెల్లడించారు. అనంతరం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి మృతికి సంతాపం తెలుపుతూ ఏపీ క్యాబినెట్ తీర్మానం చేసింది. దీనికి సీఎం చంద్రబాబుతో పాటు మంత్రులంతా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మహారాష్ట్రలోనూ ఏపీ తరహాలోనే ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వం కొనసాగుతుండగా.. అందులో పవన్ కళ్యాణ్ తరహాలోనే అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ఉన్నారుగతంలో ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు కేటాయించిందని గుర్తు చేశారు.

# వారి ద్వారానే రెండు ప్రభుత్వాల మధ్య తేడా చూపిస్తాం

సమావేశమయ్యారు.ఏలూరు నియోజకవర్గంతో ఈ తరహా సమావేశాలు మొదలు కాగా, రెండో సమావేశం భీమవరం నియోజకవర్గ కార్యకర్తలతోజరిగింది. ఈ సందర్భంగా శ్రీ వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..:ఇదీ మనకు.. చంద్రబాబు పాలన మధ్య తేడా:మనమంతా చూస్తున్నాం. చంద్రబాబు ప్రభుత్వం వచ్చి దాదాపు రెండేళ్లు. ఫిబ్రవరి 11న మూడో బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు.ఈ ప్రభుత్వానికి మరో మూడేళ్లు మాత్రమే మిగిలింది. మరి ఈ రెండేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికైనా మంచి జరిగిందా?. మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగింది ఏమిటంటే.. గత ప్రభుత్వంలో ఉన్న పథకాలన్నీ రద్దయ్యాయి. మనం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండేవాళ్లం. మ్యానిఫెస్టోను భగవద్గీతగా భావించేవాళ్లం. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తపన పడే వాళ్లం. కోవిడ్? వంటి సంక్షోభంలో కూడా ఏ రోజూ ఏ హామీ ఎగ్గొట్టాలని అనుకోలేదు. ప్రభుత్వానికి ఎన్ని సమస్యలు ఉన్నా, వాటి కంటే ప్రజల సమస్యలు ఎక్కువని భావించి, చిరునవ్వుతో స్వీకరించాం. అన్ని హామీలు అమలు చేశాం. ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూశాం.విపరీతంగా ప్రచారం చేశారు. చివరకు ఇంటింటికీ బాండ్లు కూడా పంపారు. దానిపై చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ సంతకాలు చేశారు. పథకాల ద్వారా ఆ ఇంట్లో ఉన్న వారందరికీ ఎంతెంత వస్తుందనేది చెప్పారు. కానీ, ఏదీ నిలబెట్టుకోలేదు. ఒక మనిషి ఈ స్థాయిలో అబద్ధాలు చెబుతారా? అన్న ఆశ్చర్యం కలుగుతుంది. అది ఊహకు కూడా అందదు. మామూలుగా ఎవరైనా అబద్ధాలు చెప్పి, ఎవరైనా మోసం చేస్తే, 420 అని చెప్పి కేసు పెట్టి జైల్లో వేస్తారు. కానీ, చంద్రబాబుగారు, ఆయన కూటమి మాత్రమే అలా కేసులు పెట్టకుండా బయట ఉన్నారు. ఆరోజు ఇంటింటికీ వెళ్లి ఏం చెప్పారు? ఏమన్నారు?. ఆ ఇంట్లో ఎవరైనా పిల్లాడు కనబడితే నీకు రూ.15 వేలు,అని, ఆ పిల్లల తల్లులు కనబడితే నీకు రూ.18 వేలు అని, ఎవరైనా ఒక యువకుడు కనిపిస్తే నీకు రూ.36 వేలు అని, కండువా కప్పుకుని రైతు కనిపిస్తే నీకు రూ.26 వేలు అని, ఇంకా పెద్దవాళ్లు కనిపిస్తే నీకు రూ.48 వేలు ఇస్తాం అని చెప్పారు. ఆ తర్వాత పచ్చిగా మోసం చేశారు. చివరకు గ్యాస్? సిలిండర్లలో కూడా మోసం చేశారు. ఏటా మూడు సిలిండర్ల చొప్పున రెండేళ్లకు కలిపి మొత్తం ఆరు సిలిండర్లు ఇవ్వాలి. కానీ, ఇచ్చింది ఒకటి, రెండు మాత్రమే.అది కూడా అందరికీ ఇవ్వలేదు. చివరకు అక్కడా అలా పచ్చిగా మోసం చేశారు.మన హయాంలో 5 ఏళ్లలో, రెండేళ్లు కోవిడ్? వంటి సంక్షోభం ఉన్నా, మనం చేసిన అప్పు రూ.3.32 లక్షల కోట్లు మాత్రమే. ఆ అప్పులో వివిధ పథకాల కింద ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా ఏకంగా రూ.2.73 లక్షల కోట్లు బటన్? నొక్కి నేరుగా నా అక్కచెల్లెమ్మల ఖాతాల్లో జమ చేశాం. ఎవరికి ఆ డబ్బు పోయింది అన్న వివరాలు, వారి బ్యాంక్ ఎక్కౌంట్ల నెంబర్లు, వారి ఆధార్?తో సహా ఇవ్వగలిగే విధంగా మన పాలన సాగింది.అదే, చంద్రబాబు ఇప్పటికే 20 నెలల్లోనే రూ.3 లక్షల కోట్లు అప్పు చేశాడు. అంటే మన హయాంలో 5 ఏళ్లలో చేసిన అప్పులో 95 శాతం ఇప్పటికే దాటాడు. మరి, ఆ డబ్బంతా ఏమైంది? ఎవరికి పోయింది? అన్న దానికి సమాధానం లేదు. అంతా దోచుకో. తినుకో. పంచుకో. అదే డీపీటీ. అదే మన కళ్ల ఎదుట కనిపిస్తున్న వాస్తవం.ఎక్కడ చూసినా, ప్రతిచోటా విచ్చలవిడి దోపిడి. అవినీతి. ఏ స్థాయిలో అవినీతి జరుగుతోంది అంటే, అసలు పాలకులు ఉన్నారా అని మనకే అనిపించే పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. అదంతా తగ్గుతోంది. మరి, అదంతా ఎక్కడికి పోతుంది అంటే.. చంద్రబాబు మొదలు కింది వరకు ఇంత అని పంచుకుంటున్నారు. మద్యం మాఫియా. ప్రైవేటు షాపులన్నీ లాటరీలో వాళ్ల మనుషులకే ఇచ్చుకున్నారు.గ్రామస్థాయిలో బెల్టుషాప్?లు. ఇంకా వేలం పాట పాడి బెల్టుషాపులు ఇచ్చారు. ఎందుకంటే అక్కడ కార్యకర్తలు కొట్టుకోవద్దు కాబట్టి. ఇంకా అక్కడ పోలీసుల సహకారంతో మద్యం అమ్ముతున్నారు. మద్యం షాప్ పక్కనే పర్మిట్ రూం. అక్కడ పెగ్గుల్లో అమ్మకం. అక్కడా దోపిడి. వైన్?షాప్?ల్లో కూడా ఎక్కువ ధరకు అమ్మకాలు. ఎక్కడా ఎమ్మార్పీకి మద్యం అమ్మడం లేదు. బాటిల్ ప్లస్ రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. ఇంకా ప్రతి నాలుగైదు బాటిళ్లకు ఒకటి నకిలీ. అలా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం పక్కదోవ పడుతోంది.ఈరోజు ఇసుక ఫ్రీ అంటున్నారు. కానీ, ఎక్కడా ఫ్రీగా లేదు. ధర గతంలో కంటే డబుల్ రేటుకు అమ్ముతున్నారు. మన హయాంలో ఇసుక ద్వారా ఏటా రూ.750 కోట్ల ఆదాయం వచ్చేది. అయిదేళ్లకు కలిపి దాదాపు రూ.3,500 కోట్ల ఆదాయం వచ్చింది. ఈరోజు ఆ ఆదాయం రావడం లేదు. ఎక్కడ పడితే అక్కడ తవ్వేస్తున్నారు.

# సామర్లకోట - ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలి

పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో వినతిపత్రం సమర్పించారు పవన్. పీఎం గతి శక్తి పథకం కింద పిఠాపురం పరిధిలో సామర్లకోట – ఉప్పాడ రోడ్డుపై రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరిన పవన్.. ఇది ట్రాఫిక్ సమస్యలను తగ్గిస్తుందని అన్నారు. జాతీయ రైల్వే ప్రణాళిక – 2030లోని మాన్యువల్ లెవల్ క్రాసింగ్‌లను తొలగించాలనే లక్ష్యాలకు అనుగుణంగా ఉంటుందని పవన్ వివరించారు.ఆధ్యాత్మిక ప్రాధాన్యత కలిగిన పిఠాపురం రైల్వే స్టేషన్‌ను మోడల్ రైల్వే స్టేషన్‌గా అభివృద్ధి చేయాలని పవన్ విజ్ఞప్తి చేశారు. శక్తిపీఠం, పాదగయ, శ్రీపాద వల్లభస్వామి ఆలయాలు ఉన్న ఈ పట్టణానికి తగిన మౌలిక వసతులు, ఆధునిక సౌకర్యాలు కల్పించాలని కోరారు. పిఠాపురం నుంచి కాకినాడకు నేరుగా రైలు కనెక్టివిటీ ఏర్పాటు చేయాలన్నారు. ప్రస్తుతం సామర్లకోట మీదుగా వెళ్లాల్సి ఉండటంతో ప్రయాణికులు, సరుకు రవాణాకు ఎక్కువ సమయం పడుతోందని, అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు.కాగా.. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కళ్యాణ్ మరికొంత మంది కేంద్రమంత్రులతో భేటీ అవనున్నారు. ఈరోజు సాయంత్రం 5 గంటలకు కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో పవన్ సమావేశమవుతారు. అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో డిప్యూటీ సీఎం భేటీ అవనున్నారు. రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు పెండింగ్ అంశాలను త్వరగా పరిష్కరించాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరనున్నట్లు తెలుస్తోంది.మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్‌సీపీ అధ్యక్షుడు, ఎన్‌డీఏ కూటమి నాయకులైన అజిత్ దాదా పవార్ ఈరోజు జరిగిన ఘోర విమాన ప్రమాదంలో మరణించారనే విషాద వార్త విని తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం సోషల్ మీడియా వేదికగా అజిత్ పవార్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన చేసిన అంకితభావంతో కూడిన ప్రజాసేవ, మహారాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధికి అందించిన అపారమైన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని పేర్కొన్నారు. ప్రజల పట్ల అజిత్ పవార్‌కున్న నిరంతర నిబద్ధతను గౌరవంతో స్మరించుకుంటారని తెలిపారు. ఆయన మరణం పట్ల నేను ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. ఈ తీవ్ర దు:ఖ సమయంలో అజిత్ పవార్ కుటుంబ సభ్యులకు, అభిమానులకు, పార్టీ కార్యకర్తలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. డ్రగ్స్, సోషల్ మీడియా నియంత్రణపై కఠిన చట్టం చేయాలని జనసేన పార్లమెంటరీ పార్టీ నేత బాలశౌరి కేంద్రాన్ని కోరారు. అఖిలపక్ష సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఆక్వా ఉత్పత్తులపై అమెరికా సెస్సుల ప్రభావం తీవ్రంగా ఉందని, ఈ అంశంపై పార్లమెంట్ వేదికగా పరిష్కారం చూపాలని కోరినట్టు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్? త్వరలోనే ఢిల్లీకి వచ్చి, రాష్ట్రానికి నిధుల కేటాయింపు, అమరావతికి చట్టబద్ధత అంశాలపై కేంద్రంలోని పెద్దలతో చర్చిస్తారని తెలిపారు.కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ధరణి అనేక లోటుపాట్లు అనవసర భూతగాదాలు సృష్టించిందని ఆరోపించారు. భూ సమస్యల పరిష్కారానికి భూ యజమానికి చుట్టంలా భూభారతిని తీసుకుని వచ్చామన్నారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి భూమి సర్వే నిర్వహించేందుకు గాను రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5500 మంది లైసెన్సుడ్ సర్వేయర్లను నియమించడంతో పాటు సర్వే కోసం అత్యాధునిక పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. ఒండు నెలలు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి సర్వే నెంబర్ వారిగా సర్వేలను పూర్తి చేసి ప్రతి భూ యజమానికి భూధార్ కార్డులను జారీ చేస్తామన్నారు.

# యువతకు అవకాశం ఇవ్వాల్సిన అవసరముంది

ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. అందుకోసం సూపర్ సిక్స్ వంటి పథకాలను సూపర్ హిట్ చేసిందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల్లా సీఎం చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సేవ, కార్యకర్తలకు సాయం చేయాలని నిరంతరం తపించే నాయకుడు చంద్రబాబు నాయుడు అని ప్రకటించారు. ముఖ్యంగా కూటమి ప్రభుత్వం అన్నదాతకు అండగా ఉంటోందన్నారు. అన్నదాతకు కష్టం వస్తే ముందుండి వారి కష్టాన్ని తీర్చాలని నేతలకు తెలిపారు.రాజకీయంగా టీడీపీలో కార్యకర్తలు ఎదిగేందుకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని పదవుల్లో సామాజిక న్యాయం పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. పార్టీలో ఉన్న మహిళా నాయకులు, కార్యకర్తలను గౌరవించాలని సూచించారు. పార్టీ అంటే కమిట్మెంట్ ఉన్న వాళ్లకే కమిటీల్లో బాధ్యతలు అప్పగించామన్నారు. 83 శాతం మంది కొత్తవారికి పార్లమెంట్ కమిటీల్లో తొలిసారి చోటు కల్పించామన్నారు. పార్టీనే అందరికీ అధినాయకత్వం అని స్పష్టం చేశారు.సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీకి సేనాధిపతి అన్నారు. టీడీపీ శ్రేణులంతా ఆయన నేతృత్వంలో పనిచేసే సైనికులని మంత్రి లోకేశ్ తెలిపారు. అంజిరెడ్డి, మంజుల, తోట చంద్రయ్య లాంటి కార్యకర్తలు అందరికీ స్ఫూర్తిదాయకం అన్నారు. మడమ తిప్పటం, మాట మార్చడం అనే లక్షణాలు టీడీపీ బ్లడ్ లోనే లేవని కుండబద్దలు కొట్టారు. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలు అందరిపై ఉందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలని ఆకాంక్షించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయికి వచ్చేలా సంస్కరణలు చేపట్టామని మంత్రి లోకేశ్ ప్రకటించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు కీలక దిశానిర్దేశం చేశారు. పార్టీ అనేది సొంతిల్లు వంటిదని, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిదని అభివర్ణించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన పార్లమెంట్ కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్?షాప్?ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ నేతలను ఉద్దేశించి ప్రసంగించారు.పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ కార్యాలయానికి తగిన సమయం కేటాయించాలని లోకేశ్ సూచించారు. "పార్టీ మన సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు లాంటిది. చంద్రబాబు గారికి ఎంత పని ఒత్తిడి ఉన్నా వారానికి ఒకసారి పార్టీ ఆఫీసుకు వచ్చి కార్యకర్తలను కలుస్తున్నారు, శిక్షణ కార్యక్రమాలకు హాజరవుతున్నారు" అని గుర్తుచేశారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసికట్టుగా రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. కేంద్ర సహకారంతోనే విశాఖ ఉక్కును కాపాడుకోగలిగామని, అమరావతి, పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. త్వరలోనే కర్నూలుకు హైకోర్టు బెంచ్ కూడా తీసుకువస్తామని హామీ ఇచ్చారు.దిశగా భారత్ ముందుకు సాగుతోందని వివరించారు. మంగళవారం గోవాలో 'భారత ఇంధన వారోత్సవం--2026'లో ప్రధాని మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ఈ దశాబ్దం ఆఖరు నాటికి దేశ ఇంధన రంగంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రాబట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.

# ధాన్యం ఉత్పత్తుల్లో ప్రపంచంలో భారత్ నంబర్ వన్

ప్రతిపక్షాల నేతలు ఈ సమావేశాలకు హాజరయ్యారు.తొలిరోజు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు. మూడోసారి ఎన్డీయే అధికారంలో తీసుకొచ్చిన మార్పులు, దేశంలో చేసిన అభివృద్ధి పనులను వివరించారు. వికసిత్ భారత్ వైపు దేశం వేగంగా అడుగులు వేస్తోందని, గడిచిన పదేళ్లలో దేశం వేగంగా అభివృద్ధి చెందిందన్నారు. ప్రభుత్వం నిజాయితీతో కూడిన పారదర్శక పాలన అందిస్తోందని కితాబిచ్చారు. జల్ జీవన్ మిషన్ ద్వారా మారుమూల గ్రామాలకు కూడా త్రాగునీరందించామని తెలిపారు. గత పదేళ్లలో దేశంలో 4 కోట్ల పక్కా ఇళ్లను నిర్మించి ఇచ్చామని, 10 కోట్ల మందికి ఎల్పీజీ కనెక్షన్లు కూడా ఇచ్చామని చెప్పారు. లక్షా 80 వేల ఆయుష్మాన్ భారత్ కేంద్రాల్లో రోగులకు చికిత్స చేస్తున్నామన్నారు.గడిచిన పదేళ్లలో దేశంలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కలిగించినట్లు రాష్ట్రపతి ముర్ము పేర్కొన్నారు. దేశంలో ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రస్తుతం 150 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తులతో దేశం అగ్రస్థానంలో ఉందన్నారు. అదేవిధంగా ఆక్వా ఉత్పత్తులు, పాల ఉత్పత్తిలోనూ భారత్ ముందంజలో ఉందని తెలిపారు. ముఖ్యంగా ఆక్వారంగంలో భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉందన్నారు. ఉత్పత్తి రంగంలో తీసుకొచ్చిన కీలక సంస్కరణలతో దేశం నుంచి ఎగుమతులు భారీగా పెరిగాయని తెలిపారు. మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానానికి చేరిందన్నారు. అవినీతి రహిత పాలనను అందించడంలో ప్రభుత్వం సక్సెస్ అయిందని, ఫలితంగా ప్రజాధనంలో ప్రతీ పైసాను దేశ అభివృద్ధికి ఉపయోగిస్తున్నామన్నారు.ఎన్డీయే ప్రభుత్వ హయాంలో ఇన్కమ్ ట్యాక్స్ లో కీలక సంస్కరణలు తీసుకొచ్చామని రాష్ట్రపతి ముర్ము వివరించారు. రూ.12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపు కల్పించడంతో మధ్యతరగతి ప్రజలకు మేలు జరిగిందన్నారు. భారత్ ను ఆధునిక టెక్నాలజీ పవర్ హౌస్ గా మారుస్తున్నామని, పీఎం సూర్యఘర్ యోజనతో సాధారణ ప్రజలు సైతం విద్యుత్ ను ఉత్పత్తి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో రైలు కనెక్టివిటీని పెంచడంతో.. ప్రజల ప్రయాణ కష్టాలు తీరుతున్నాయన్నారు. న్యూఢిల్లీ నుంచి మిజోరాం రాజధాని అయిన ఐజ్వాల్ కు నేరుగా రైలు సౌకర్యాన్ని కల్పించామని గుర్తు చేశారు. ఇక అంతరిక్ష రంగంలోనూ వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ త్వరలోనే సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోబోతోందని ముర్ము తెలిపారు.సంతోష్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంతోష్ రావు ఒక 'ప్రధాన ఇన్ఫార్మర్' అని, 'రహస్య గూఢచారి'గా పనిచేస్తున్నారని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక



## గ్రూప్ 2 సాధించిన ఆర్ఎస్సై ని అభినందించిన...

**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**



కర్నూలు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: పోలీసు శాఖలో రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఎస్సై) గా మేడగమ్ సురేష్ రెడ్డి విధులు నిర్వహిస్తూ, ఇటీవల నిర్వహించిన ఏపిపిఎస్సి గ్రూప్ - 2 ఫలితాలలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఏఎస్ఒ) గా ఎంపికైన సందర్భంగా కర్నూల్ ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ని జిల్లా పోలీసు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు ఎస్పి ఆర్ఎస్సై ని అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కఠినమైన విధి నిర్వహణతో పాటు పోటీ పరీక్షలలో విజయం సాధించడం ప్రశంసనీయమన్నారు. పోలీస్ శాఖలో పనిచేస్తూ కూడా ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని ఈ విజయం ద్వారా నిరూపితమైందని పేర్కొన్నారు. ఇది ఇతర పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. భవిష్యత్తులో లక్ష్యమైన గ్రూప్ -1 ను కూడా ఇదే పట్టుదల, కృషితో సాధించాలని కర్నూలు ఎస్పీ ఆకాంక్షించారు.

**ఆర్ఎస్సై నేపథ్యం ...**

ఎమ్. సురేష్ రెడ్డి 2015 లో ఆర్ఎస్సై గా పోలీసు ( హాల్ టికెట్ -112003120 ) మెయిన్స్ పరీక్షలో మొత్తం 300 మార్కుల గాను 230 మార్కులు సాధించారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయం (సెక్రటేరియేట్) లో ఏఎస్ఒ ఉద్యోగం సాధించారు.

## గార్గేయపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంగన్వాడి కేంద్రాల్లో జరుగుతున్న స్క్రీనింగ్ కార్యక్రమం



కర్నూలు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ స్టేట్ కన్సల్టెంట్ డాక్టర్.వినయ్ కుమార్ గార్గేయపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలను మరియు అంగన్వాడి కేంద్రాల్లో జరుగుచున్న విద్యార్థుల స్క్రీనింగ్ ను పరిశీలించినారు. అనంతరం మాట్లాడుతూ పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసమే ప్రభుత్వం ఆరోగ్య స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలల్లోని పిల్ల ఎదుగుదల లోపాలు గుర్తించేందుకు స్క్రీనింగ్ కార్యక్రమాన్ని ఆశా, ఆరోగ్యకార్యకర్తలతో ,ఎంఎల్‌హెచ్‌పి లతో నిర్వహిస్తున్నామని ,సమస్యాత్మక కేసులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారుల వద్దకు పంపి ,వైద్యాధికారి పరిశీలన తరువాత అవసరాన్ని బట్టి సత్వర చికిత్స కేంద్రానికి పంపుతారని తెలిపారు. నిష్ణాతులైన వైద్యులు పరీక్షించి చికిత్స అందజేస్తారని వివరించినారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖదికారి డాక్టర్.భాస్కర్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమములోవైద్యులు డాక్టర్.హేమలత, రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్.మహేశ్వర్ ప్రసాద్, వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్.ఉమా, డిపియంఓ డాక్టర్,శైలేష్ కుమార్ మరియు డైస్ మేనేజర్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

## రెవెన్యూ పోలీస్ శాఖల లాభపేక్షతో ప్రజలకు తీవ్ర నష్టం



కర్నూలు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ వ్యవస్థ కొందరు పోలీసులకు వ్యవహార శైలి పోలీస్ వ్యవస్థ కు మచ్చ తెస్తున్నారు అని రెవెన్యూ శాఖలో కొందరు అధికారుల స్వార్థ లాభ పేక్షతో భూ సమస్యల పరిష్కారానికి నోచుకోవడం లేదని, కొన్ని చోట్ల పోలీసుల లాబా పేక్షతో ప్రజలకు తీవ్ర నష్టం. ప్రజలు ఘర్షణల తో భూ సమస్యల న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించడంతో వారు లావాపేక్షతో తీవ్ర నష్టం జరుగుతుందని రోజా మహిళా ఐక్య సంఘం అధ్యక్షురాలు మీసాల సుమలత ఆవేదన వ్యక్తం చేశారు. భూ సమస్యలపై బుధవారం కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధి లో జరిగిన సమావేశంలో మీసాల సుమలత మాట్లాడుతూ కొన్ని పోలీస్ స్టేషన్ లలో మంచి వారితో సమస్యలు లేవని, మరి కొందరు పోలీసులు, రెవెన్యూ ఉద్యోగులు లాభపేక్షతో స్వలాభం కోసం ప్రజలకు అన్యాయం చేస్తూ న్యాయాన్ని ప్రజలకు అందించకుండా లాభపేక్ష పాత్ర వహిస్తున్నారని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు అట్టి వారి పట్ల చర్యలు తీసుకోవాలని ఇతర ప్రాంతాలకు బదిలీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు నాగన్న నాగప్ప శేషమ్మ కర్రమ్మ వెంకట లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 4 లేబర్ కోడ్లతో జర్నలిస్టుల హక్కులకు ముప్పు

**ఉద్యోగ భద్రత, వేతన రక్షణలు దెబ్బతినే ప్రమాదం**




కర్నూలు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: దేశంలో కార్మిక చట్టాలను సరళీకరించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు జర్నలిస్టుల హక్కులకు తీవ్ర ముప్పుగా మారుతున్నాయని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపియుడబ్ల్యూజె) రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ కొండప్ప, ఐ జె యు జాతీయ సమితి సభ్యులు కే నాగరాజు, ఏపియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షుడు ఈ. ఎన్.రాజు అన్నారు. ఫిబ్రవరి 12 న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం కోరుతూ.. నగరంలోని ఎస్టియు భవన్ లో చేపట్టిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇప్పటి వరకు అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో వేతన కోడ్, సామాజిక భద్రత కోడ్, ఉద్యోగ భద్రత మరియు సేవా పరిస్థితుల కోడ్, ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ అనే నాలుగు చట్టాలను ప్రభుత్వం తీసుకొచ్చింది. ఈ కోడ్ల అమలుతో 1955 వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టం నిర్వీర్యం అయ్యే పరిస్థితి నెలకొనిందని జర్నలిస్టులు చెబుతున్నారు. ప్రత్యేకంగా జర్నలిస్టులకు ఉన్న వేతన భద్రత, పని గంటల పరిమితి, ఉద్యోగ రక్షణ వంటి అంశాలు బలహీనపడే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు. మజితియా వేజ్ బోర్డు వంటి వ్యవస్థలు అమలుకాకపోవడం వల్ల, వేతనాలను యాజమాన్యమే నిర్ణయించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తమవుతోంది. అలాగే కాంట్రాక్ట్, ఫ్రీలాన్స్, స్ట్రింగర్ జర్నలిస్టులకు సామాజిక భద్రత స్పష్టంగా లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారింది. ఇండస్ట్రియల్ రిలేషన్స్ కోడ్ ద్వారా సమ్మె హక్కుపై ఆంక్షలు, యూనియన్ కార్యకలాపాలపై నియంత్రణ పెరగడం వల్ల జర్నలిస్టుల స్వరం నలిగిపోతుందన్నారు. ఈ నేపథ్యంలో జర్నలిస్టుల కోసం ప్రత్యేక చట్టాన్ని కొనసాగించాలని, లేబర్ కోడ్లలో మీడియా రంగానికి ప్రత్యేక రక్షణలు కల్పించాలని డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏపియుడబ్ల్యూజె నాయకులు ఇంతియాజ్, స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యానికి పునాదులు వేస్తేనే డ్రగ్స్ సమస్యకు నిజమైన పరిష్కారం

**సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్**




కర్నూలు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: ప్రభుత్వ టౌన్ మోడల్ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ‘ మాదక ద్రవ్యాలు - దుష్పరిణామాలు’ అనే అంశం పై జరిగిన అవగాహన కార్యక్రమం లో పాల్గొన్న సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణు గోపాల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో అనేక సవాళ్లు, ఒత్తిళ్లను ఎదుర్కొంటాడని, తాత్కాలిక ఉపశమనం కోసం చాలామంది డ్రగ్స్?లకు ఆశ్రయం తీసుకుంటున్నారని అన్నారు. స్నేహితుల ఒత్తిడి, సులభంగా దొరికే మాదక ద్రవ్యాలు, వంటివి యువతను వ్యసనాల వైపు మళ్లిస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు ఇష్టమైన ఆటలు, కళల్లో రోజూ సమయం గడపడం వల్ల నైపుణ్యాలు, అభినివేశం పెరుగుతాయని, ఇది సృజనాత్మక సంతృప్తిని కలిగించి, వ్యసనాల వైపు మళ్లే అవకాశాన్ని తగ్గిస్తుందన్నారు. ఆటలతో పాటు దినపత్రికల చదవడం, సామాజిక అంశాల చర్చలను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. మాదక నిరోధక చర్యలతో మానసిక ఆరోగ్యానికి పునాదులు వేస్తేనే డ్రగ్స్ సమస్యకు నిజమైన పరిష్కారం వస్తుందన్నారు. రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజా రావు మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మొబైల్ లో తెలియని లింక్ లపై క్లిక్ చేయరాదాని, అలాగే ఏపీకే యాప్ లను డౌన్లోడ్ చేసుకోకూడదని తెలిపారు. పొరపాటున సైబర్ నేరాలకు గురైతే 24 గంటల లోపు 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మహిళా పోలీస్ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీసింగ్ కు పాల్పడరాదని పిలుపు నిచ్చారు. శక్తి యాప్ పైన, టోల్ ఫ్రీ నెంబర్ 112 పైన అవగాహన కల్పించారు. ఈగల్ సబ్ ఇన్స్పెక్టర్ సుజన్ కుమార్ యన్. డి. పి. యస్. చట్టం పై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాలపై సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఈగల్ సిబ్బంది, దిశ మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఉపాధి గోడ పత్రాలను ఆవిష్కరించిన సిపిఎం నాయకులు

**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి ఉద్యమిద్దాం**

**సిపిఎం పట్టణ కార్యదర్శి నక్కిశ్రీకాంత్**




డోన్ ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడానికి మరో స్వాతంత్ర పోరాటానికి పేదలు,కష్టజీవులు, శ్రామికులు సిద్ధం కావాలని సిపిఎం పట్టణ,మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, రామాంజనేయులు పిలుపునిచ్చారు. బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించాలి పని హక్కును కాపాడుకుందాం. ఇంటింటికి ఉపాధి పేరుతో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గోడపత్రికలు విడుదల చేశారు. అనంతరం సిపిఎం పట్టణ,మండల కార్యదర్శులు నక్కిశ్రీకాంత్, రామాంజనేయులు, నాగమద్దయ్య, చిన్న రహిమాన్, షేమిమ్ బేగం మాట్లాడుతూ.... 2005 కన్నా ముందు పేదలు కష్టజీవులు సిపిఎం నాయకత్వాన “తిండైనా పెట్టాలి పనైనా చూపాలి”అనే నినాదంతో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించిన సందర్భంలో యూపీఏ ప్రభుత్వం 2005లో సిపిఎం,వామపక్షాల పార్లమెంటు సభ్యులు 64 మంది ఎంపీలు ఉన్నందున పేదలకు,కష్టజీవులకు, శ్రామికులకు గ్రామీణ ప్రాంతాలలో 100 రోజుల గ్యారంటీ పని కల్పించాలన్న సంకల్పం తో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకురావడం జరిగిందని పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒక వరం లాంటిదని తెలిపారు. నేడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ఉపాధి పనులకు నిధులు తగ్గిస్తూ అనేక రకాల ఆంక్షలు విధిస్తూ గ్రామీణ శ్రామికుల కడుపుకొట్టడం చాలా దుర్మార్గపు చర్య అని వారన్నారు.కార్పొరేట్లకు లాభం చేకూరేలా ఏకంగా 2025లో జాతిపిత మహాత్మా గాంధీని చంపిన వ్యక్తి జి రామ్ జి పేరుతో నూతన పథకంగా మార్పులు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలపై బారాలు మోపుతూ పెత్తనం చెలాయిస్తుందని ఆరోపించారు పేదలకు,శ్రామికులకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం మనిషికి గుండె ఎంత అవసరమో పేదలకు అంత అవసరం అని అందుకు ఈ చట్టాన్ని రక్షించుకోవాలని జి.రాంజీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని ఇప్పటికే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలను ఉపాధి శ్రామికులను కష్టజీవులను ఐక్యం చేసి పోరాటాలు నిర్వహిస్తుంది వారు తెలిపారు. ఇప్పటికైనా నరేంద్ర మోదీ ప్రభుత్వం చేసిన తప్పును తెలుసుకొని బడ్జెట్ పార్లమెంటు సమావేశాలలో నూతనంగా తీసుకొచ్చిన వి బి జి రాంజీ బిల్లును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రజల పొట్ట కొట్టి కార్పొరేట్లకు లాభం చేకూర్చే నూతన చట్టాన్ని రద్దు చేసే అంతవరకు సిపిఎం పార్టీ పోరాటాలలో పేదలు, కష్టజీవులు,ఉపాధి శ్రామికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## కోట్ల దంపతులను మర్యాదపూర్వకంగా కలసిన మార్కెట్ వైస్ చైర్మన్ ఆదిలక్ష్మి



డోన్ ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: డోన్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జయరాముడు, సతీమణి శ్రీమతి ఆదిలక్ష్మి,డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,మరియు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి, సాలువాలతో సత్కరించి,తమపై ఉంచిన విశ్వాసానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ బాధ్యతలను అందించడంలో సహకరించిన డోన్ ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా నిజాయితీగా పారదర్శకంగా పని చేస్తానని ఆదిలక్ష్మి అన్నారు.ఈ కార్యక్రమంలో జయరాముడు వలసల సుధాకర్ ఓటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు

**ఎల్ ఎల్ ఆర్ డ్రైవింగ్ లైసెన్స్ లు దరఖాస్తులు ఆన్లైన్ లో మీ సేవ కేంద్రాలలో మాత్రమే చేయబడును**

**ఆర్టీవో క్రాంతి కుమార్**



డోన్ ప్రతినిధి జనవరి 26 అరుణభూమి న్యూస్: డోన్,బేతంచర్ల మరియు ప్యాపిలి ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి డోన్ ఆర్టీవో కార్యాలయానికి సంబంధించిన ఎల్ ఎల్ ఆర్,డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర అన్ని సేవలకు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో లేదా మీసేవ కేంద్రాల ద్వారా మాత్రమే చేయవలెను. దరఖాస్తు చేసుకోవడానికి అధికారిక వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అనంతరం ఎటువంటి మధ్యవర్తులను ఆశ్రయించకుండా అప్లికేషన్?తో నేరుగా డోన్ ఆర్టీవో కార్యాలయానికి రావలెను. ఎవరైనా మధ్యవర్తులు అదనపు డబ్బులు అడిగినట్లయితే వెంటనే మా కార్యాలయానికి ఫిర్యాదు చేయవలెను. డోన్ ఆర్టీవో కార్యాలయంలో అందించే సేవలకు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు తప్ప అదనపు నగదు చెల్లించవలసిన అవసరం లేదు. కావున ప్రజలు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.


## కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూలు కలెక్టర్ డా. ఏ. సిరి



కోడుమూరు జనవరి 28 అరుణభూమి న్యూస్: కోడుమూరు మండలం వర్కూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కర్నూలు జిల్లా కలెక్టర్ ఏ. సిరి గారు ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రధానంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులవ్వాలని, 85% కంటే ఎక్కువ మార్కులు సాధించే విధంగా లక్ష్యం నిర్దేశించుకోవాలని విద్యార్థులకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థినులపై ప్రత్యేక చొరవ చూపి 100% ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. విద్యార్థినుల విద్యా పురోగతిపై ఆరా తీశారు. పలువురి చేతిరాత బాగుండడంతో మరియు చానా మటుకు విద్యార్థినులు విద్యలో ముందంజలో ఉన్నట్టు తెలుసుకొని విద్యార్థినులకు కలెక్టర్ ప్రశంసించారు. విద్యలో వెనుకంజలో ఉన్న వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం విద్యాలయంలోని మౌలిక వసతుల కల్పన పై ఆరా తీశారు. పాఠశాలలో త్రాగునీరు, టాయిలెట్లు గురించి విద్యార్థులతో ఆరా తీశారు. ఉపాధ్యాయులు చదువు బాగా చెబుతున్నారా లేదా అన్న విషయం విద్యార్థులతో అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. పదవ తరగతి పరీక్షలు సన్నద్ధత ఎలా అవ్వాలి అన్నటువంటి పలు విషయాలను విద్యార్థులకు చెబుతూ వారిలో ప్రేరణ , ఉత్తేజం కలెక్టర్ గారు కలిగించారు. బాలికలు ఉన్నత చదువులు చదివి ఉద్యోగం చేయాలని, బాల్య వివాహాలు నేరమని కలెక్టర్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సుధాకర్ , బీసీ సంక్షేమ శాఖ అధికారిని ప్రసన్న, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## రైతులు ఆర్గానిక్ ఫార్మింగ్ అలవర్చుకోండి

**వ్యవసాయ అధికారి**




కోడుమూరు జనవరి 28 అరుణభూమి న్యూస్: కోడుమూరు మండలం గోరంట్ల గ్రామంలో కోడుమూరు మండల వ్యవసాయ అధికారి రవి ప్రకాష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ప్రధానంగా ఈ కార్యక్రమంలో రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. రైతులు సేద్యంలో రసాయనాలను తగ్గించి ఆర్గానిక్ ఫార్మింగ్ అలవాటు చేసుకోవాలని రైతులకు సూచించారు. అంతేగాక గోరంట్ల గ్రామంలో ఎక్కువగా మొక్కజొన్న పంట పండటం వల్ల మొక్కజొన్నలో రసాయనికేరువులు యాజమాన్యం మరియు కత్తెర పురుగు పైన రైతులకు అవగాహన కల్పించారు. వేసవికాలంలో ప్రతి రైతు కూడా మట్టి పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు. మరియు రైతులు ప్రతిసారి ఒకే పంట వేయకుండా పంట మార్పిడి విధానాన్ని అనుసరించాలని అందులో మిశ్రమ పంటలను సాగు చేయవలసిందిగా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ శాఖ సిబ్బంది ,గ్రామ రైతులు పలువురు పాల్గొన్నారు.

## సినీ నిర్మత బండ్ల గణేష్,చేపట్టిన సంకల్ప యాత్రకు సంఘీభావం తెలిపిన ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున



డోన్ ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పై అభిమానంతో సినీ నిర్మాత బండ్ల గణేష్ దేవుడికి మొక్కు చెల్లించేందుకు షాద్ నగర్ నుంచి తిరుమల వరకు చేపట్టిన ‘సంకల్పయాత్ర’కు పాణ్యంలో ఆంధ్రప్రదేశ్ బెస్త సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల మల్లికార్జున కలిసి సంఘీభావం తెలిపుతూ... సంకల్ప యాత్ర విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ నరేంద్ర, ఉమ్మడి జిల్లా నీటిపారుదల శాఖ చైర్మన్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బబ్లు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ డ్రైవర్ మధుసూదన్ కు ఇందన అవార్డు అందించిన డిఎం వినయ్ కుమార్




పాములపాడు జనవరి 28 అరుణభూమి న్యూస్: గ్రామానికి చెందిన మధుసూదన్ స్టాఫ్ నెంబర్ 42 78 02 కుఉత్తమ ఇంధన పొదుపు జ్ఞాపిక అవార్డును ఆత్మ కూరు డిపో డిఎం డిఎం వినయ్ కుమార్ ప్రధానం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్ మధుసూదన్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఆత్మకూరు ఆర్టీసీ డిపోలో డ్రైవరుగావిధులు నిర్వహిస్తున్నాను లాంగ్ డిస్టెన్స్ విభాగంలో ఇంధనం లీటర్ డీజిల్ కు 5.53 కిలోమీటర్లు మైలేజ్ రావడంతో నాకు ఉత్తమమైన పొదుపు జ్ఞాపిక అవార్డు అందజేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ అవార్డుతో నామీద విధి నిర్వహణలో ఇంకా బాధ్యత పెరిగిందని ఆత్మకూరు ఆర్టీసీ డిపో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఈ సందర్భంగా తోటి డ్రైవర్లు మరియు బంధుమిత్రులు స్నేహితులు శుభాకాంక్షలు అభినందలు తెలియజేశారు.

# ఘనంగా మహా కుంభాభిషేకం

సాయి బాబా విగ్రహ ప్రతిష్ఠ జరిగి 24 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక పూజలు.

ప్రత్యేక పూజలు, హోమాలు, హాజరైన వందలాది మంది భక్తులు.

ఉరవకొండ ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్:-పట్టణంలోని శ్రీ షిర్డి సాయి బాబా ఆలయంలో సాయిబాబా విగ్రహ ప్రతిష్టకు 24 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా 3వ మహా కుంభాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో బాబా వారికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించగా వేద మంత్రోచ్ఛరణలతో కలశాలలోని పవిత్ర జలాలను విమాన గోపుర కలశంపై అభిషేకం చేసారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహోత్సవంలో భాగంగా నిర్వహించిన తులాభారం కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. బాబుజీ అనే భక్తుడు సుమారు 80 వేల రూపాయల ఐదు రూపాయల నాణేలతో తులాభారం సమర్పించి అందరి దృష్టిని ఆకర్షించారు. వయసు సుమారు 80 ఏళ్లు ఉన్నప్పటికీ ఆయన చూపిన సాయి భక్తి భక్తులను కదిలించింది. ఇక స్విట్జర్లాండ్?లోని దీపిక--విష్ణువర్ధన్ పేరున దీపిక తండ్రి మిడతల చంద్రమౌళి ఆధ్వర్యంలో 400 మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు. మహా కుంభాభిషేకంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

## పిల్లలకు ఆధ్యాత్మికత విలువలు ఎంతో అవసరం

మైసూరు అవదూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ




పామిడి, జనవరి 28 అరుణభూమి న్యూస్: తల్లిదండ్రులు తమ పిల్లలకు ఆధ్యాత్మికత విలువలను బోధించాలని మైసూరు అవదూత దత్త పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామీజీ సూచించారు. స్థానిక అనఘా ఆత్రేయ దత్త పాదుకా క్షేత్రంలో బుధవారం దత్రాత్రే యుడు, కార్యసిద్ధి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. పిల్లలకు రామాయణం, మహా భారతం, భాగవతం, భగవద్గీత వంటి మహా గ్రంధాల్లోని ధార్మిక, ఆధ్యాత్మిక విలువలను బోధిం చడం తల్లిదండ్రుల బాధ్యత అన్నారు. దేవాలయాల దర్శనం దినచర్యగా మారాల న్నారు. సంపాదించిన ధనంలో కొంత ఆలయాల అభివృద్ధి, దైవిక కార్యక్రమాలకు వినియోగించడం ఎంతో శ్రేయస్కరమన్నారు. భౌతిక సుఖసంతోషాలను పరిత పిస్తూ ప్రశాంత జీవనంను చేజేతులా నాశనం చేసుకుంటున్నారన్నారు. దైవకార్యా లతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. పురాతన ఆలయాల అభివృద్ధికి ఊతమందించాలన్నారు. అనంతరం భక్తులకు రక్షలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దత్త సేవా సమితి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్గా పంచాయతీ కార్యదర్శి



పామిడి, జనవరి 28 అరుణభూమి న్యూస్:మండలంలోని ఎద్దులపల్లి గ్రామానికి చెందిన గుండా శివ ప్రసాద్ డిప్యూటీ తహసీల్దార్ ఉద్యోగం సాధించారు. గ్రూపు-2 పరీక్షల్లో 231 మార్కులు సాధించి డీటీ కొలువు పొందడంపై గ్రామస్థులు అభినందించారు. ప్రసుతం గార్లదిన్నె మండలం ముంటిమడుగు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.

## ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకుందాం:యుటిఎఫ్



ఆస్పరి జనవరి 28 అరుణభూమి న్యూస్::ఆస్పరి:ప్రభుత్వ పాఠశాలలను,ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.లక్ష్మన్న,సి.బాబు పేర్కొన్నారు... బుధవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలోని బాలికలందరికీ యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిపుణులతో తయారుచేసిన స్టడీ మెటీరియల్ ను ఆస్పరి యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయడం జరిగింది... తదనంతరం వారు మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి బహుముఖ కార్యక్రమాలను యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని, పదవతరగతి విద్యార్థుల కోసం స్టడీ మెటీరియల్?తో పాటు మోడల్? టెస్ట్? పేపర్సును ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో ముద్రించి విద్యార్థులకు పంపిణీ చేస్తున్నామని అన్నారు.విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులతో ఉత్తిర్ణత సాధించాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో సహా అధ్యక్షులు:సత్యనారాయణ,గౌరవ అధ్యక్షులు:నాగుర్ బాష, జిల్లా కౌన్సిలర్స్:పి.రంగన్న,పవన్ మరియు కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు...యు టీ ఫ్ తరుపున విద్యార్థులకు టెస్ట్ పేపర్స్ ను స్పాన్సర్ చేసిన పి. రంగన్న గారికి ఉద్యమ అభినందనలు.

# గ్రూప్ టూ లో సత్తా చాటిన గ్రామీణ యువతి భార్గవి



రేపల్లె, జనవరి 28, అరుణభూమి న్యూస్: రేపల్లె నియోజకవర్గం లోని నగరం మండలం కారంకివారిపాలెం గ్రామానికి చెందిన కారంకి శ్రీనివాసరావు కుమార్తె భార్గవి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ టు పరీక్షలో సత్తా చాటింది. 218 మార్కులు పొంది డిప్యూటీ తహశీల్దారుగా ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నియోజకవర్గ ప్రముఖులు భార్గవిని అభినందించారు.

## మైదుకూరులో కౌలు రైతుల సమస్యలపై ఈనెల 31వ తారీఖున కౌలు రైతుల జిల్లా సదస్సు



మైదుకూరు జనవరి 28 అరుణభూమి న్యూస్::- స్థానిక సిపిఐ కార్యాలయం నందు ఈరోజు రైతు సంఘం మరియు కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.వి. సుబ్బారెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వై వి.సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.... కౌలు రైతుల సమస్యలపై ఈనెల 31 వ తారీకు ఉదయం 10 గంటలకు మైదుకూరులో బద్వేల్ రోడ్ లో ఉన్న గంగమ్మ దేవాలయం వద్ద కౌ లు రైతుల జిల్లా సదస్సు జరుపుతున్నామని ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి జములయ్య హాజరవుతున్నారు. ఎందుకంటే కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పైన ప్రధానంగా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు లేకపోవడం వలన ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ఏవి రాకుండా పోవడం అత్యంత బాధాకరమని , పంట నష్టపోతే నష్టపరిహారం పొందేందుకు కూడా అవకాశం లేకుండా పోతున్నదని ఇలాంటి సమస్యలు అన్నింటి పట్ల రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తారని కావున ఈ సదస్సుకు కౌలు రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిలుంగారి పెద్ద పుల్లయ్య పాల్గొన్నారు.


## కోమనూతల గ్రామంలోపొలంపిలుస్తోంది

మండల వ్యవసాయ అధికారి రమేష్




లింగాల జనవరి 28 అరుణభూమి న్యూస్:ఈ రోజు లింగాల మండలంలోని కోమనూతల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో శెనగ పంటలో సాగు చేసిన ఏ గ్రేడ్ మోడల్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ మాట్లాడుతూ.... ఈ విధానంలో ఏక పంట విధానాన్ని మానుకొని అంతర పంటలుగా 5 రకాల పంటలు అనగ సెనగలో అంతర పంటలుగా నువ్వులు, అలసంద, పెసర, ఆవాలు, సజ్జ పంటలు వేసుకొని అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని తెలియచేశారు. అంతకు ముందు కొత్తగా జాయిన్ అయిన విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్ ప్రవీణను కోమనూతల గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బందిగా తెలియచేస్తూ గ్రామంలో ఈ రబి సీజన్ 2025 లో సాగు చేసిన ప్రతి పంటను సంబంధించి పంట నమోదు చేసుకోవాలని అలాగే గ్రామశీలో జరుగుతున్న ఈ -పంట నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రమేష్ క్షేత్ర స్థాయిలో రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. పంట సాగు చేస్తున్నా ప్రతి రైతు కూడా రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. పంట నమోదు ఆధారంగానే రైతులకు పంటల భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని పంట రుణాలు మొదలైన పథకాలకు అర్హులవుతారని తెలియజేశారు. అలాగే పంట నమోదును సిబ్బంది సకాలంలో పూర్తి చేయాలని నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చేయాలనీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది జయ నాయక్,రైతు సేవా కేంద్రం సిబ్బంది ప్రవీణ, హరిశిల్ప రైతులు పాల్గొన్నారు.

## నంద్యాల జిల్లాలో నూతన బార్ లైసెన్సలకు నోటిఫికేషన్..... సిఐ వరలక్ష్మి డోన్




(డోన్ ప్రతినిధి జనవరి 26 అరుణభూమి న్యూస్:: నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి ఎస్.రవికుమార్, 2026-2028 కాలానికి డోన్ నందు బార్ లైసెన్స మంజూరుకు నోటి ఫికేషన్ విడుదల చేశారు. "బార్ లైసెన్స" డ్రా (డ్రా అఫ్ లాస్ట్) లో పాల్గొనే వారు దయచేసి ఈ క్రింది సూచనలను గమనించండి ఒక బార్ షాపు కోసం నాలుగు అప్లికేషన్లు వస్తేనే ఖచ్చితంగా 05.02.2026 ఉదయం 8:00 గంటలకు కలెక్టరేట్ ఏ.సి హాల్లో అందరి సమక్షంలో లక్క డ్రా తీసి విజేతను ప్రకటిస్తారు.

నాన్-రీపండబుల్ అప్లికేషన్ ఫీజు
2025-26 రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స
2026-27 రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స
2027-28 రిటైల్ ఎక్సైజ్ ట్యాక్స
రూ:5,లక్షల రూపాయలు
రూ:41,లక్షల25,వేలు రూపాయలు
రూ :60,లక్షల 50, వేల రూపాయలు
రూ:66, లక్షల 55,వేల రూపాయలు

డోన్ మున్సిపాలిటి (నంద్యాల జిల్లా).దరఖాస్తు విధానం ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ (హైబ్రిడ్) పద్ధతిలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు చివరి తేదీ: 04.02.2026 సాయంత్రం 6:00 గంటల వరకు. డ్రా నిర్వహించబడును 05.02.2026 ఉదయం 8:00 గంటలకు, నంద్యాల జిల్లా కలెక్టర్ ఆఫీసులోఏసి హాల్ లక్కీ డ్రా ద్వారా లైసెన్సుల కటాయింపు జరుగుతుంది. దరఖాస్తు కేంద్రం జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కార్యాలయం, కలెక్టరేట్ ఎదురుగా, నూనెపల్లి,నంద్యాల. ఆసక్తి గల అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ నిబంధనలు-2025 ప్రకారం నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. దీనికి సంబంధించి ఇంకా ఏవైనా వివరాలు కోసం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ డోన్

# దక్షిణ కొరియాలో కేఎంసీ వైద్యుడు డాక్టర్ బాల రవితేజ ప్రసంగం



కర్నూలు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: దక్షిణ కొరియా రాజధాని సీయోల్ లో ఈ నెల 24,25 తేదీలలో జరిగిన యూరాలజీ సదస్సులో కర్నూలు మెడికల్ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బాల రవితేజ ప్రోస్టేట్ క్యాన్సర్ పై ప్రసంగించడం పట్ల అడిషనల్ డిఎమ్ఇ, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్. కె.చిట్టి నరసమ్మ డాక్టర్ రవితేజను అభినందించడం జరిగింది. ఈ సీయోను సదస్సులో వివిధ దేశాల నుంచి 300 పైగా వైద్యులు పాల్గొనడం జరిగింది . ఇందులో కేవలం 16 మంది ని మాత్రమే ఫ్యాకల్టీగా ఎన్నుకోవడం జరిగింది. అందులో భారత దేశం నుండి ఒక్కరే ఎంపిక కావడం అది మన కర్నూల్ మెడికల్ కాలేజ్ నుంచి డాక్టర్ బాల రవితేజ ఎంపిక కావడం, ఇతర దేశాల్లో సైతం కర్నూలు మెడికల్ కాలేజీ వైద్యులు ఎంపిక కావడం అన్నది సంతోషదాయకమని అన్నారు. అదే విధంగా త్వరలో ఇండోర్ లో జరగబోయే యురాలాజీ జాతీయ సదస్సులో "బ్లాడర్ క్యాన్సర్" పై మాట్లాడడానికి డా. రవితేజ కు అవకాశం రావడం కూడా గొప్ప విషయమని అభినందించారు.

## కెపి అగ్రహారం లో వైద్య శిబిరం



అనకాపల్లి ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: కేపీ అగ్రహారం గ్రామంలో ఎంపీటీసీలు ఫోరం మండల అధ్యక్షులు దేవర అప్పారావు అభ్యర్థన మేరకుడకూటమి నాయకులు ఆధరువులో డాక్టర్ ఎడి శ్రీనివాసరావు డాక్టర్ పద్మాజా ,మెగా పశువా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసీడఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దేవర అప్పారావు గారు,సర్పంచ్ గోపిశెట్టి శ్రీను,వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది మరియు ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు అడ్డూరి శ్రీను, పాలసంగా అధ్యక్షులు తూరుబిల్లి కాసు, ఉప సర్పంచ్ దేవర ముసలి నాయుడు,మాజీ స్కూల్ చైర్మన్ పడాల పెద్ద రమణ,ు సత్తిబాబు,గోపిశెట్టి నాగార్జున, రమణ, గంగారపు రమణ అప్పారావు,దేవర వెంకయ్య నాయుడు, కోకివాడ శ్రీను, ఈ వైద్య సుబ్రాన్ని సుమారు 100 మంది రైతులు వారు పశువులతో ఉపయోగించుకోవడం జరిగింది మరియు కూటమి నాయకులు, గ్రామ రైతులు గ్రామ ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శ్రీ శ్రీ కొండ మీద రాయున్ని దర్శించుకున్న...,

శ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ మైసూర్ బాల స్వామి..



బుక్కరాయసముద్రం జనవరి 28 అరుణభూమి న్యూస్:- బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని శ్రీ శ్రీ కొండమీద రాయున్ని బుధవారం ఉదయం దత్త విజయానంద తీర్థ స్వామీజీ మైసూర్ బాలస్వామి ఉత్తరాధికారి దత్త పీఠం మైసూరు వారు బ్రహ్మోత్సవాలలో భాగంగా దర్శించుకున్నారు.. పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు.. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారికి ఆలయ కమిటీవారు శాలువాతో మర్యాదపూర్వకంగా సన్మానం నిర్వహించారు.. తీర్థ ప్రసాదాల అనంతరం స్వామివారికి పాదాభివందనం చేసి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నారాయణస్వామి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాకే రమేష్ బాబు, రోడ్డు నిర్మాణ దాత ఈశ్వర్ రెడ్డి, యస్.నారాయణస్వామి,అర్చకులు చాగంటి లక్ష్మణాచార్యులు,చాగంటి సురేష్ కుమార్ తదితర పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ కొండమీద రాయుడు బ్రహ్మోత్సవాలలో అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న...

ఆర్. డి. ఓ. కేశవ నాయుడు...



బుక్కరాయసముద్రం జనవరి 28 అరుణభూమి న్యూస్:- బుక్కరాయసముద్రం మండలం మరియు గ్రామంలో ఉన్న శ్రీ కొండమీద వెంకటరమణ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భాగంగా ఫిబ్రవరి ఒకటవ తేదీన జరుగు రథోత్సవం సందర్భంగా శాసనసభ్యులు బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు ఆర్. డి. ఓ అధ్యక్షతన దేవాలయ ప్రాంగణం నందు వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా భక్తులు రద్దీతో ఉంటారు ఇలాంటి వాగ్వాదాలు గాని దొంగతనాలు గాని జరగకుండా చూడాలని వివిధ శాఖ అధికారులకు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ డిపార్ట్మెంట్ అధికారులు భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించుటలో తగిన ఏర్పాట్లు చేయాలని చూచించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త నారాయణ స్వామి, పోలీస్, రెవిన్యూ, ఎలక్ట్రిసిటీ, పంచాయతీ తదితర డిపార్ట్మెంట్ వారు పాల్గొన్నారు.

## శేష వాహనంపై అలంకరించిన శ్రీ శ్రీ కొండమీద రాయుడు...



బుక్కరాయసముద్రం జనవరి 28 అరుణభూమి న్యూస్: బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో శ్రీ కొండమీద రాయుని బ్రహ్మోత్సవాలలో భాగంగా.. మాఘ శుద్ధ ఏకాదశి బుధవారం శ్రీ లక్ష్మీ సమేత కొండమీద రాయుని ఉత్సవమూర్తులను శేష వాహనంపై అలంకరించారు.. మరి కొద్ది నిమిషాలలో పుర వీధుల గుండా. మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ భక్తిశ్రద్ధలతో భక్తులు శ్రీశ్రీ కొండమీద రాయుని దర్శించుకుంటారు.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236

అరుణభూమి

జాతీయ తెలుగు దినపత్రిక

గురువారం 29-01-2026

# గణతంత్ర వేడుకల్లో రీమల గంగాధర్‌కు అంతర్జాతీయ పురస్కారం

## బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కో కన్వీనర్.



కొయ్యూరు, జనవరి 28 అరుణభూమి న్యూస్:బాలల హక్కుల పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తున్న బాలల హక్కుల పరిరక్షణ కమిటీ జిల్లా కో-కన్వీనర్ రీమల గంగాధర్ అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయనకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అవార్డు లభించింది. ఈ యొక్క అవార్డును శ్రీకాకుళం జిల్లా వేదికగా 'చేయూత ఆర్గనైజేషన్' ఆధ్వర్యంలో నిర్వహించబడింది. డేస్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా గంగాధర్ ఈ బహుమతిని స్వీకరించారు. సామాజిక సేవ, ముఖ్యంగా బాలల హక్కుల పరిరక్షణలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం దక్కింది. "సమాజ సేవలో నిరంతరం శ్రమిస్తున్న గంగాధరకు ఈ అంతర్జాతీయ గుర్తింపు రావడం పట్ల స్థానికులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు."

# చోడవరం లో శ్రీ దివ్య అమృత సాయి పర్యటన











అనకాపల్లి ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: బుధవారం సాయంత్రం 4 లకు చోడవరం ఆర్క్ స్వచ్ఛంద సంస్థ సెంట్రల్ ఆఫీస్ ప్రాంగణంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు . ఈ కార్యక్రమానికి పూజ్య శ్రీ దివ్యామృత సాయి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు . ఈ సమావేశానికి ఆర్క్ ప్రసాద్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాలు మేధావులు, అడ్వకేట్ పోలీస్ డిపార్ట్మెంట్ ,అలాగే ఆధ్యాత్మిక వాదులు పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆర్క్ ప్రసాద్ మాట్లాడుతూ విజయనగరం జిల్లాలో కోట , తాడిపూడి రిజర్వాయర్ దగ్గరలో 180 కోట్లు తో ఉచిత క్యాన్సర్ మరియు కిడ్నీ వ్యాధి బాధితులకు ఉచిత డయాలిసిస్ సెంటర్ నిర్మాణానికి శ్రీ దివ్యామృత సాయి వ్యవస్థాపకులుగా ఉన్నారని. అయన చోడవరం రావడం చోడవరం ప్రజలకు గర్వకారణం అని అలాగే ఆయన సేవలను గురించి వివరించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్నటువంటి శ్రీ దివ్యమృత సాయి మాట్లాడుతూ. ఆర్క్ స్వచ్ఛంద సంస్థ సెంట్రల్ ఆఫీస్ చోడవరం లో ఏర్పాటుచేసిన ఆధ్యాత్మిక,సామాజిక,మేధావుల సత్సంగం ను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ సమాజంలో ఆధ్యాత్మిక చింతన తగ్గిందని, ఆధ్యాత్మికతను పెంచే ప్రయత్నంలో భాగంగానే ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని, ప్రజలు ఇంకా ఆధ్యాత్మికతను తెలుసుకోవాలని, అందరూ నిస్వార్థంతో మెలగాలని, ఆయన ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అనంతరం శ్రీ దివ్యమృత సాయి ను మర్యాదపూర్వకంగా సన్మానించడం జరిగింది . అలాగే దివ్యామృత సాయి చేతులు మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పూర్వపు వైస్ ఛాన్సలర్ ఆచార్య ముర్రు ముత్యాల నాయుడు . పివి రమణ మాస్టారు, దేవుడు మాస్టారు లాయర్ శ్రీనివాసరావు . మహిళలు ఇతర పెద్దలు సత్సంగం లో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థి ఉద్యమాలతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యం...




## కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్ పూర్తి చేయాలి, పులివెందుల మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలి...

## ఫిబ్రవరి 11, 12,13 న ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బైక్ జాత...

## కడపలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థుల తో సమావేశం...

## ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్

కడప జనవరి 28 అరుణభూమి న్యూస్: విద్యార్థి ఉద్యమాలతోనే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని, ఆవిధంగా కడప ఉక్కు పరిశ్రమ, కడప బెంగళూరు రైల్వే లైన్, పులివెందుల మెడికల్ కళాశాల కోసం ఉద్యమించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి. యం. ఓబులేసు యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం కడపలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ ప్రాంతా అభివృద్ధి లో కీలకమైన కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణం పూర్తయితే అప్పటి సామర్థ్యం ప్రకారం 10 వేల మందికి ఉద్యోగాలు, లక్ష మందికి ఉపాధి దొరుకుతుందని, ఇంకా దానికి అనుబంధంగా కొన్ని వేల కుటుంబాలు బాగుపడతాయన్నారు. ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అదేవిదంగా కడప బెంగళూరు రైల్వే లైన్ నిర్మాణం పూర్తయితే మెట్రో పాలిటన్ సిటీ అయినా బెంగళూరు కు రవాణా సులభతరం అయ్యి విద్యార్థులకు, ఉద్యోగులకు, వ్యాపారాలకు, ఇక్కడి వ్యవసాయ ఉత్పత్తులకు చాలా ఉపయోగ పడుతుంది. కానీ 2014 సంవత్సరం కి పూర్తి కావాల్సిన రైల్వే లైన్ రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ఇప్పటికి పూర్తి కాలేదు. అదేవిధంగా వైద్యం పరంగా ప్రజలకు ఎంతో ముఖ్యమైంది, కానీ ప్రభుత్వం మెడికల్ కళాశాలలు ప్రయివేట్ చేయడం వలన వైద్యం ఖరీదై వైద్యం, వైద్య విద్య డబ్బున్న వాళ్ళకే అన్నట్లు అవుతుంది.ప్రభుత్వం వెంటనే వీటిపై స్పందించాలని బైక్ యాత్ర చేస్తున్నట్లు ప్రకటించారు..ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి, నగర అధ్యక్షులు బాలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపల్లె నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం











రేపల్లె, జనవరి 28, అరుణభూమి న్యూస్:రేపల్లె నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ శ్రీకారం చుట్టారు. ఈ మేరకు నగరం మండలం కొలగానివారిపాలెం గ్రామంలో ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధులు రూ. రెండు కోట్లుతో తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన, చెరుకుపల్లి మండలం పులిగడ్డవారిపాలెం గ్రామంలో ఎన్ఆర్ఈఎస్ నిధులు రూ. 1.8 కోట్లతో తారురోడ్ నిర్మాణానికి శంకుస్థాపన, నిజాంపట్నం మండలం ఆముదాలపల్లి పంచాయతీ లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. రెండు కోట్లతో తారురోడ్డు, జలజీవన్ మిషన్ ద్వారా రూ. 42 లక్షలతో రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన, నిజాంపట్నం మండలం దిండి పరిశావారిపాలెం బీచ్ రోడ్ కి ఎంజి ఎన్ఆర్ ఈజిఎస్ నిధులు రూ. రెండు కోట్లతో తారురోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన. నిజాంపట్నంలో బి.సి.సంక్షేమ గురుకుల పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. నగరం మండలం ఎంపీడీఓ కార్యాలయం వద్ద చెత్త సేకరించే వాహనాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, జనసేన రేపల్లె నియోజకవర్గం పిఓసి మతి భాస్కర్, నగరం మండలం టిడిపి అధ్యక్షుడు చింతల సుబ్బారావు, సర్పంచి బీమా శ్రీనివాసరావు, తాతా ఏడుకొండలు, గుర్రం మురహరి విచారపు వీరయ్య, మేకా శివరామకృష్ణ, ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు, నిజాంపట్నం మండల టిడిపి అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వర్లు, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, కేసన రామకృష్ణ, జనసేన అధ్యక్షుడు మైలా నరేష్, విచారపు వీరయ్య, గుడార్లంకయ్య, పిన్నిబోయిన చింతారావు తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్లు వసతి గృహ విద్యార్థులను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





నంద్యాల ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్: వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థులను వార్డెన్లు, సిబ్బంది తమ సొంత బిడ్డల్లా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సూచించారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఉన్న ప్రభుత్వ మైనార్టీ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని వసతులు, పరిశుభ్రత, భోజన నాణ్యత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా పరిశీలించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోందని, ఆ నిధులు సద్వినియోగం కావాలంటే మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుతూ పరిశుభ్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. టాయిలెట్లు, బాత్రూంలను ప్రతిరోజూ శుభ్రపరిచి పారిశుధ్య లోపాలు లేకుండా చూడాలని తెలిపారు. వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థుల సంఖ్య, వారి విద్యాభ్యాసం, వసతులపై హాస్టల్ సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడిన జిల్లా కలెక్టర్, వారు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా చదువులో ప్రతిభ కనబరచాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా యూనిఫామ్ ధరించి పాఠశాలకు హాజరుకావాలని తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో వసతి గృహ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రమించి, తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# మేడారాన్ని సందర్శించిన న్యూజిలాండ్ మావోరి తెగ







ములుగు ప్రతినిధి జనవరి 28 అరుణభూమి న్యూస్:ప్రతినిధులుగద్దల ప్రాంగణంలో హాకా నృత్య ప్రదర్శన కళాకారులతో కలిసి నృత్యం చేసిన మంత్రి సీతక్క ప్రపంచప్రఖ్యాతసమ్మక్క--సారలమ్మ మహాజాతర సందర్భంగా సోమవారం న్యూజిలాండ్?కు చెందిన మావోరి తెగ (మారి ట్రైబస్) ప్రతినిధులు మేడారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మేడారం గద్దల ప్రాంగణంలో మావోరి తెగ వారి సంప్రదాయ నృత్యమైన "హాకా" నృత్యాన్ని వారు ప్రదర్శించారు, హాకా నృత్యం అనేది మావోరి తెగలో యుద్ధానికి సిద్ధమయ్యే సమయంలో తమ సైనికుల్లో ఉత్సాహం నింపేందుకు, శత్రువుల్లో భయాన్ని కలిగించే విధంగా చేసే సంప్రదాయ నృత్యంగా ప్రసిద్ధి చెందింది,ఈ నృత్యంలో ముఖభావాలు, శరీర చలనలు అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి,తెలంగాణ--న్యూజిలాండ్ సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంలో భాగంగా పంచాయతీ రాజ్?, స్త్రీ--శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో మావోరి తెగ ప్రతినిధులు మేడారం మహాజాతరను సందర్శించారు, హాకా నృత్య ప్రదర్శన సందర్భంగా మంత్రి సీతక్క స్వయంగా కళాకారులతో కలిసి నృత్యం చేసి వారి ఉత్సాహాన్ని పెంచారు, ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఆదివాసీ సంస్కృతికి దేశ సరిహద్దులు, భాషలు అడ్డుకావని, ప్రపంచంలోని ఎక్కడైనా ఆదివాసీలు అడవి, ప్రకృతి మీదే ఆధారపడి జీవనం సాగిస్తారని అన్నారు,ఆదివాసీ జీవన విధానం, విశ్వాసాలు ప్రపంచవ్యాప్తంగా ఒకే తత్వాన్ని ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు,అనంతరం మావోరి తెగ ప్రతినిధులను గద్దల వద్దకు తీసుకెళ్లి వన దేవతల దర్శనం చేయించారు,సమ్మక్క--సారలమ్మ వన దేవతల వైభవం, చరిత్రను మంత్రి సీతక్క స్వయంగా వారికి వివరించారు,ఈ సందర్భంగా బంగారం, వన దేవతల ప్రసాదాన్ని అందజేసి మావోరి తెగ ప్రతినిధులను సన్మానించారు,ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పంట నమోదు తప్పనిసరి





వెల్దుర్తి జనవరి 28 అరుణభూమి న్యూస్:వెల్దుర్తిలో యన్.సి.సి. యఫ్ మరియు మార్క్ ఫెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి .యల్ వరలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేసి రిజిస్టర్లను బుధవారం పరిశీలించడం జరిగింది

**ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ**

ఖరీఫ్ 2025లో కంది పంట సాగు చేసిన రైతున్నలు ఎకరానికి 5.40 క్వింటాల చొప్పున మద్దతు ధరపై కందులు అమ్ముటకు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని కోరారు. రామళ్లకోట గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వారు హాజరై పంట నమోదు ప్రక్రియను తనిఖీ చేశారు. రామళ్లకోట గ్రామంలోని పొగాకు మరియు వేరుషనగ పంటలు సాగు చేసిన రైతులతో సంభాశించి పొగాకు మరియు వేరుషనగ పంటలను జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలించడం జరిగింది. పొగాకు సాగు చేసిన రైతులు క్వింటా రూ 16,300 ఐటిసి వారు తీసుకొనడంతో హర్షం వ్యక్తం చేశారు మరియు వేరుశనగ రైతులు కూడా మార్కెట్లో క్వింటా రూ 10000 పైన ధర పలుకుతుండంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో అగ్రిమెంట్ ద్వారా పోగాకు సాగు చేసిన రైతుల నుండి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా రైతుల నుండి పొగాకును కొనుగోలు చేయాలని ఐటీసీ కంపెనీ వారికి ఆదేశించడం జరిగింది. రైతులు పీఎం కిసాన్ కొరకు గ్రామములోని రైతుసేవా కేంద్రాన్ని సంప్రదించి ఏ పి ఎఫ్ ఆర్ ద్వారా రైతు ఐడి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఆర్. అక్బర్ బాష,కందుల కొనుగోలు కేంద్రం బ్రాంచ్ మేనేజర్ షేక్షావాలి, ఏ ఈ ఓ అజయ్ భార్గవ్ మరియు రైతు సేవ కేంద్రం, రామళ్లకోట సిబ్బంది తనుజ మరియు రైతులు పాల్గొన్నారు.

# జనవరి 31నే పింఛన్ లబ్ధిదారులకు ముందస్తు పంపిణీ



## చింతపల్లి ఎంపీడీవో సీతామహాలక్ష్మి.

చింతపల్లి జనవరి 28 అరుణభూమి న్యూస్: మండలంలోని సామాజిక పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం ఊరట కలిగించే నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో, లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఒక రోజు ముందుగానే, అనగా జనవరి 31వ తేదీ శనివారమే పింఛన్ల పంపిణీని ప్రారంభించనున్నట్లు చింతపల్లి ఎంపీడీవో సీతామహాలక్ష్మి ఒక ప్రకటనలో వెల్లడించారు. సాధారణంగా ప్రతి నెలా ఒకటో తేదీనే పింఛన్లు పంపిణీ చేస్తారు, అయితే ఈసారి ఒకటో తేదీ ఆదివారం కావడంతో పంపిణీ ప్రక్రియకు ఆటంకం కలగకుండా అధికారులు ఈ ముందస్తు ఏర్పాట్లు చేశారు. శనివారం ఉదయం నుంచే గ్రామ సచివాలయాల సిబ్బంది లబ్ధిదారుల ఇళ్ల వద్దకే చేరుకుని నేరుగా నగదును అందజేస్తారని ఆమె పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు మరియు వితంతువులు ఈ మార్పును గమనించి సహకరించాలని, పంపిణీ కార్యక్రమాన్ని వేగంగా పూర్తి చేసేందుకు సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశామని సీతామహాలక్ష్మి వివరించారు. లబ్ధిదారులందరికీ సకాలంలో ఆర్థిక సాయం అందాలనే లక్ష్యంతో రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.

# ప్రజలకు కాంగ్రెస్ కరెంట్ షాక్



తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే విద్యుత్ సరఫరా లేక అంధకారంలో మగ్గవలసి వస్తుందని ఉమ్మడి ఏపీ చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రజలను భయపెట్టారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ హయాంలో నిత్యం విద్యుత్ కోతలతో సతమతమయ్యారు. అనేక చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలు మూతపడ్డాయి. ఎంతోమంది ఉపాధి కోల్పోయి రోడ్డునపడ్డారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ సర్కార్ మొదట విద్యుత్‌రంగంపైనే దృష్టి సారించింది. ఈ క్రమంలోనే పదేండ్ల పాటు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సుపరిపాలనను అందించింది. అయితే, ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలను అమలుచేయకపోగా ఇప్పుడు ప్రజలకు కరెంట్ షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతుండటం ఆందోళనకరం. పరాయి పాలకుల హయాంలో కరెంటు సమస్యలతో అతలాకుతలమైన తెలంగాణ ప్రాంత ప్రజలు పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఊపిరి పీల్చుకున్నా రు. కేసీఆర్ హయాంలో విద్యుత్‌రంగ స్వరూపమే మారిపోయింది. ప్రణాళికా బద్ధంగా కేసీఆర్ చేపట్టిన చర్యలతో విద్యు త్తు కోతలకు అడ్డుకట్ట పడింది. విద్యుత్తు ఉత్పాదనలో తెలంగాణ మిగులు రాష్ట్రం గా అవతరించింది. అయితే, రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంతో ఒక్కసారిగా విద్యుత్ సంక్షోభం తలెత్తింది. విద్యుత్ ఉత్పాదన, నిర్వహణా లోపాల కారణంగా కోతలు పునరావృతమవుతున్నాయి. అయితే, ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ చార్జీల పెం పుతో పెనుభారం మోపేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధపడుతుండటం ఆందోళనకరం. ఎన్నికల సమయంలో ప్రజలను తప్పుదోవ పట్టించి గద్దెనెక్కిన కాంగ్రెస్.. ప్రజలు హామీలు అమలుచేయాలని ఒత్తిడి చేస్తుండటంతో వారిపై రకరకాల పన్నుల భారాన్ని మోపుతున్నది. తెలంగాణలోనే కాకుండా కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లోనూ అక్కడి ప్రభుత్వాలు దొడ్డిదారిన ప్రజలపై భారం మోపుతున్నాయి. గ్యారెంటీలను అమలుచేయలేక కుంటిసాకులతో కాలయాపన చేస్తున్నాయి. ఒక ప్రణాళిక లేని పాలనతో తప్పటడుగులు వేస్తున్న కాంగ్రెస్ సర్కార్ విద్యుత్ చార్జీలు పెంచాలనే ప్రతిపాదనలను తెరపైకి తీసు కువచ్చింది. తద్వారా ప్రజలపై రూ.18, 500 కోట్ల మేర అదనపు భారం పడే అవ కాశాలున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25లో రూ.14,222 కోట్లు ఆదాయలోటు ఉన్నదని డిస్కంలు విద్యుత్ నియంత్రణ మండలిలో పిటిషన్ దాఖలు చేశాయి. ఉత్పత్తి సంస్థల నుంచి కొనుగోలు చేస్తున్న కరెంట్‌కు, వినియోగదారులకు పంపిణీ చేస్తున్న కరెంటుకు మధ్య భారీ లోటు ఉన్నదని, దాన్ని పూడ్చేందుకుగాను చార్జీల పెంపునకు అవకాశమివ్వాలని ఈఆర్సీకి విన్నవించాయి. అయి తే, వాస్తవ రెవెన్యూ వ్యత్యాసం రూ.5,95 8 కోట్లు మాత్రమే ఉంటుందని ఎస్పీడీసీఎల్ అంచనా వేస్తుండటం గమనార్హం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల ఇప్పటికే వ్యవసాయరంగం మొదలుకొని పారిశ్రామికరంగం వరకు అన్నిరంగాలు సంక్షోభంలో కూరుకుపోయాయి. ఈ దశ లో విద్యుత్ చార్జీల పెంపు సరికాదని, ప్రతిపాదనలను తిరస్కరించాలని విద్యుత్ నియంత్రణ మండలికి బీఆర్ఎస్ విజ్ఞాప న పత్రం అందజేసింది. పారిశ్రామికరంగానికి సంబంధించి అన్ని క్యాటగిరీలకు ఒకేరకంగా చార్జీలు వసూలు చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. అంతేకాదు, ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజల నడ్డి విరవాలనే కుట్ర చేస్తున్నది. హైటెన్షన్ (హెచ్‌టీ) వినియోగదారులకు 11 కేవీ కనెక్షన్‌కు వసూలు చేస్తున్నట్టుగానే.. 33 కేవీ, 132 కేవీ కనెక్షన్లకు కూడా చార్జీలు వసూ లు చేయాలనే ప్రతిపాదనలున్నాయి. ప్రస్తుతం పరిశ్రమలకు సంబంధించి 11 కేవీ యూనిట్‌కు రూ.7.65, 33 కేవీకి రూ.7.15, 132 కేవీకి రూ.6.65 చొప్పు న డిస్కంలు వసూలు చేస్తున్నాయి. అయి తే, ఇకపై ఈ మూడు క్యాటగిరీలకు 11 కేవీ మాదిరిగానే యూనిట్‌కు రూ.7.65 చొప్పున వసూలు చేస్తే పరిశ్రమలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుంది. పరిశ్రమలపైనే కాకుండా స్థిర చార్జీల పేరిట గృహ వినియోగదారులపై గుదిబండ మోపాలని కాంగ్రెస్ సర్కార్ చూస్తున్న ది. ఇండ్లల్లో వాడుకునే కరెంటు నెలకు 300 యూనిట్లు దాటితే కిలోవాట్‌కు ఫిక్స్ డ్ ఛార్జీ ప్రస్తుతం రూ.10 వసూలు చేస్తుండగా.. దాన్ని రూ.50కి పెంచాలని డిస్కం లు కోరాయి. అంటే ప్రజలపై ఐదు రెట్ల భారం పడనున్నది. 200 యూనిట్లలోపు వాడే వినియోగదారులకు గృహజ్యోతి పేరి ట ఉచిత కరెంటు ఇస్తామని చెప్పిన కాం గ్రెస్ సర్కారు లబ్ధిదారుల సంఖ్యలో భారీ గా కోత పెట్టింది. గతంలో ఎన్ని కష్టాలు ఎదురైనా కేసీఆర్ సర్కార్ ప్రజలపై విద్యుత్ చార్జీల భారాన్ని పడనీయలేదు. విద్యుత్ చార్జీలు పెంచాలని డిస్కంలు ప్రతిపాదనలు పంపి నా కేసీఆర్ ప్రభుత్వం అంగీకరించలేదు. అంతేకాదు, వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను ఉచితంగా అందించిన కేసీఆర్ సర్కార్ రూ.వేల కోట్ల భారాన్ని మోసింది. రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదనను పదేండ్లలో మూడు రెట్లకు పైగా పెంచింది. విద్యుత్ రంగంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విప్లవాత్మక మార్పు ల కారణంగా రాష్ట్రంలో ఉపాధి అవకాశా లు పెరిగాయి. పారిశ్రామికంగా రాష్ట్రం కొత్త పుంతలు తొక్కింది. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని కేంద్రం ఒత్తి డి చేసినా కేసీఆర్ సర్కార్ అంగీకరించలే దు. అయితే, ఈ విషయమై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి తెలపాలని అసెంబ్లీలో బీఆర్ఎస్ నిలదీసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మొహం చాటేశారు.

### విద్యుత్ చార్జీల పెంపునకు డిస్కంలు చూపుతున్న కారణాలు


సహేతుకంగా లేవని విద్యుత్‌రంగ నిపుణులు చెప్తున్నారు. విద్యుత్ ప్లాంట్లలో ఉత్పాదకత పడిపోతుండటంతో ప్రభుత్వం బహిరంగ మార్కెట్‌లో అధిక ధరకు విద్యుత్‌ను కొనుగోలు చేయాల్సి వస్తున్నది. అసమర్థ నిర్వహణ, అసంబద్ధ విధానాల ఫలితంగానే ఈ దుస్థితి తలెత్తుతున్నది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారిశ్రామిక ప్రగతి మందగించిం ది. అందుకు విద్యుత్ సంక్షోభమే కార ణం. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల కారణంగా అనేక పరిశ్రమలు తరలిపోయాయి. డిస్కంలకు పరిశ్రమలే వెన్నెము క. కరెంటు చార్జీల పెంపుతో విద్యుత్ వ్యవ స్థ కుదేలవడంతో పాటు పారిశ్రామిక రం గం కూడా కుప్పకూలే ప్రమాదం ఉన్నది. పరిశ్రమలన్నింటినీ ఒకేగాటన కట్టే ప్రయ త్నం చేస్తుండటం కుటీర, చిన్న, సూక్ష్మ తరహా పరిశ్రమల పాలిట శాపంగా మార నున్నది. ఒకవేళ విద్యుత్ నియంత్రణ మండలి చార్జీల పెంపు ప్రతిపాదనలను ఆమోదిస్తే తెలంగాణలో మళ్లీ 2014 ముందున్న సంక్షోభ పరిస్థితులు తలెత్తుతాయి. విద్యు త్ కోతలు, చార్జీల పెంపు అంటే 'బంగారు తెలంగాణ'ను మరోసారి అంధకారంలోకి నెట్టివేయడమే. అసలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యుత్‌రంగంపై స్పష్టమైన విధా నమంటూ ఏదీ లేదు. విద్యుత్ సమస్యల పై ప్రభుత్వం దాటవేత ధోరణిని అవలంబించడమే అందుకు తార్కాణం. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ చార్జీల విషయంటలో ఒంటెత్తు పోకడలకు పోయిన టీడీపీ ప్రభుత్వాన్ని ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. 2000లో చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీ లు పెంచి జలియన్ వాలాబాగ్ తరహాలో బషీర్‌బాగ్‌లో ఉద్యమకారులపై కాల్పులు జరిపింది. అప్పుడు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కేసీఆర్ చార్జీల పెంపును తీవ్రంగా నిరసించారు. బాబు నిర్ణయాలతో ఏకీభవించని కేసీఆర్ అన్ని పదవులకు రాజీనామా చేసి టీడీపీ నుంచి బయటకు వచ్చారు. విద్యుత్ చార్జీల పెంపు విషయంలో ప్రభుత్వం తన మొండి వైఖరిని వీడకపోతే ప్రజల నుంచి తీవ్రమైన ప్రతిఘటన ఎదురవడం తప్పదు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆ ఉద్యమాన్ని ముందుండి నడిపిస్తుంది. అందుకే, ప్రజలపై పెనుభారం మోపే చార్జీ ల పెంపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి.

# తైవాన్‌కు ఆయుధాలు విక్రయించేందుకు అమెరికా అంగీకారం తీవ్రంగా ఖండించిన చైనా



చైనా-తైవాన్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకరించింది. ఈ ఒప్పందాన్ని చైనా తీవ్రంగా ఖండించింది. వీటిని తక్షణం నిలిపివేయాలని కోరింది. ఈ మేరకు చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొంది. 'తైవాన్‌కు అమెరికా ఆయుధాలు విక్రయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేసుకోవాలి. తైవాన్ జలసంధిలో శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీసే ప్రమాదకరమైన చర్యలను వెంటనే ఆపాలి. చైనా తన జాతీయ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటుంది' అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. మరోవైపు ఆయుధాల విక్రయంపై తైవాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ సైతం స్పందించింది. చైనా బెదిరింపుల నేపథ్యంలో మాతృభూమిని రక్షించుకునే బాధ్యత తమకు ఉందని వెల్లడించింది. కాగా తైవాన్ తమ దేశంలో భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలు చక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. అంతేగాక యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ తన దళాలకు పిలుపునిచ్చినట్లు ఆ దేశానికి చెందిన మీడియా సంస్థలు పేర్కొన్నాయి. ఈ నేపథ్యంలో తైవాన్‌కు 200 కోట్ల డాలర్ల విలువైన ఆయుధాల విక్రయానికి అమెరికా అంగీకారం తెలిపింది. ఈ ఒప్పందం చైనాకు మింగుడు పడటంలేదు.

# కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు నెల రోజుల ముందే ఈ లక్షణాలు కనిపిస్తాయి జాగ్రత్త పడండి



ప్రస్తుత తరుణంలో చాలా మంది కార్డియాక్ అరెస్ట్‌తో చనిపోతున్న విషయం తెలిసిందే. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండె పోటు అని అనుకుంటారు. అది నిజమే కానీ ఇది కాస్త భిన్నంగా ఉంటుంది. కార్డియాక్ అరెస్ట్ అంటే గుండెకు ప్రసారం అయ్యే పంపింగ్ వ్యవస్థ పనిచేయదు. ఇది జరిగిన మరుక్షణమే గుండె ఆగి మరణిస్తారు. ఇది హార్ట్ ఎటాక్ కు కాస్త భిన్నమైంది. ఇది చాలా ప్రమాదకరమైంది. ప్రస్తుతం చాలా మంది కార్డియాక్ అరెస్ట్ బారిన పడి వెంటనే చనిపోతున్నారు. అయితే ఇందుకు కారణాలు ఏమున్నప్పటికీ కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు నెల రోజుల ముందే పలు లక్షణాలు కనిపిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

### తీవ్రమైన అలసట, నీరసం..

కార్డియాక్ అరెస్ట్ వచ్చేందుకు నెల రోజుల ముందే మనకు పలు సంకేతాలను శరీరం తెలియజేస్తుందట. వాటిని పసిగట్టడం ద్వారా జాగ్రత్త పడవచ్చని డాక్టర్లు చెబుతున్నారు. కార్డియాక్ అరెస్ట్ వచ్చే ముందు తీవ్రమైన అలసటగా, నీరసంగా ఉంటుంది. చిన్న పని చేసినా చాలు తీవ్రంగా అలసిపోతారు. విపరీతమైన నీరసం ఉంటుంది. ఏమాత్రం చురుగ్గా ఉండరు. యాక్టివ్‌గా పనిచేయలేకపోతుంటారు. అడుగు తీసి అడుగు వేయడం కష్టమవుతుంది. ఈ లక్షణాలు కనిపిస్తున్నాయంటే మాత్రం దాన్ని కార్డియాక్ అరెస్ట్‌గా భావించాలి. వెంటనే డాక్టర్ ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి.


### శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది..

కార్డియాక్ అరెస్ట్ వచ్చే ముందు శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బంది అవుతుంది. ఛాతిపై ఏదో బరువు పెట్టినట్లు అనిపిస్తుంది. శ్వాస ఆడడం కష్టంగా మారుతుంది. అదేవిధంగా ఛాతిలో అసౌకర్యంగా ఉంటుంది. ఇక గుండె కూడా అసాధారణ రీతిలో కొట్టుకుంటుంది. గుండె కొట్టుకునే వేగం బాగా పెరుగుతూ తగ్గుతూ ఉంటుంది. అలాగే పాదాలు, చేతుల్లో వాపులు కనిపిస్తాయి. అక్కడంతా నీరు చేరుతుంది. వేలితో టచ్ చేస్తే చర్మం లోపలికి పోతుంది. ఇలా గనుక ఎవరిలో అయినా లక్షణాలు కనిపిస్తుంటే వారికి కార్డియాక్ అరెస్ట్ రాబోతుందని తెలుసుకోవాలి. దీంతో వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకోవాలి. ఏదైనా సమస్య ఉంటే టెస్టుల్లో తేలిపోతుంది. దీంతో డాక్టర్ సూచన మేరకు చికిత్స తీసుకుని ప్రాణాలను కాపాడుకోవచ్చు. ఇక గుండె పోటు వచ్చే ముందు కూడా దాదాపుగా ఇలాంటి లక్షణాలే కనిపిస్తాయి. కాకపోతే గుండెపోటును కాస్త భిన్నంగా వైద్యులు చెబుతారు.

### గుండె పోటు వేరే..

రక్తనాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే గుండె పోటు వస్తుంది. గుండె పోటు వచ్చిన వారిని మొదటి గంటలో జాగ్రత్తగా చూసుకుంటే వారు బతికే అవకాశాలు ఉంటాయి. కానీ కార్డియాక్ అరెస్ట్ అలా కాదు. ఇది వచ్చిందంటే మరణించాల్సిందే. కాబట్టి పైన తెలిపిన లక్షణాల పట్ల అందరూ జాగ్రత్తగా ఉండండి. ఏమాత్రం అనుమానం వచ్చినా వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోండి. లేదంటే తరువాత బాధపడినా ప్రయోజనం ఉండదు.

# రోజుకు 3 నుంచి 4 లీటర్ల నీళ్లను తాగాల్సిందే ఎందుకంటే



అధిక బరువును తగ్గించుకోవడం అన్నది ఎంత కష్టంగా ఉంటుందో అందరికీ తెలిసిందే. బరువు పెరగడం సులభమే. కానీ దాన్ని తగ్గించుకోవడం చాలా కష్టం. ఇందుకు గాను స్ట్రిక్ట్ డైట్‌ను పాటించాల్సి ఉంటుంది. చిరు తిండి తినాలనే యావను తగ్గించుకోవాలి. ఆహారం తక్కువగా తినాలి. రోజూ వ్యాయామం చేయాలి. ఇలా పలు కఠిన నియమాలను పాటిస్తే గానీ బరువు తగ్గరు. అయితే దీంతోపాటు బరువును తగ్గించుకోవడంలో నీళ్లు కూడా ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. చాలా మంది బరువు తగ్గేందుకు కావల్సిన అన్ని మార్గాలను పాటిస్తారు. కానీ నీళ్లను సరిగ్గా తాగరు. వాస్తవానికి బరువును తగ్గించుకునేందుకు నీళ్లు కూడా ముఖ్య పాత్రను పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### మెటబాలిజం పెరుగుతుంది..

రోజూ కనీసం 3 నుంచి 4 లీటర్ల నీళ్లను అయినా తాగాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. నీళ్లను సరిగ్గా తాగితేనే ఎన్ని వ్యాయామాలు చేసినా, డైట్‌ను పాటించినా ఫలితం ఉంటుందని వారంటున్నారు. నీళ్లను సరిగ్గా తాగకుండా ఏం చేసినా వృథాయేనని బరువు అంతగా తగ్గరని వారు చెబుతున్నారు. కాబట్టి రోజూ తగినన్ని నీళ్లను తాగాల్సి ఉంటుంది. నీళ్లను రోజూ తగినన్ని తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. అకాడమి ఆఫ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ అనే జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం రోజూ తగనన్ని నీళ్లను తాగడం వల్ల శరీర మెటబాలిజాన్ని పెంచుకోవచ్చని తేలింది. కనుక రోజూ తగినన్ని నీళ్లను తాగాల్సి ఉంటుంది.


### కొవ్వు కరుగుతుంది..

నీళ్లను రోజూ తగినన్ని తాగడం వల్ల శరీరంలో చేరే క్యాలరీలు కూడా తగ్గుతాయని ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఒబెసిటీలో వెల్లడించారు. కాబట్టి రోజూ తగినన్ని నీళ్లను తాగితే బరువు తగ్గడం తేలికవుతుంది. నీళ్లను తాగడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది కూడా బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. నీళ్లను సరిగ్గా తాగితే శరీరం కొవ్వును మరింత సమర్థవంతంగా కరిగిస్తుంది. ఈ విషయాన్ని క్లినికల్ ఎండోక్రైనాలజీ అండ్ మెటబాలిజం అనే జర్నల్‌లో ప్రచురించారు.

### జీర్ణవ్యవస్థకు మంచిది..


నీళ్లను సరిగ్గా తాగడం వల్ల పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో సుఖ విరేచనం అవుతుంది. మలబద్దకం నుంచి బయట పడవచ్చు. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా జరిగితే బరువు తగ్గడం తేలికవుతుందని క్లినికల్ న్యూట్రిషన్ అనే జర్నల్‌లో వివరాలను ప్రచురించారు. కనుక ప్రతి ఒక్కరు తప్పనిసరిగా నీళ్లను సరిగ్గా తాగాల్సి ఉంటుంది. రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీళ్లను అయినా సరే తాగాలని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం నిద్ర లేవగానే కనీసం 1 లీటర్ వరకు నీళ్లను తాగినట్లయితే రోజులో కావల్సిన నీళ్ల కోటాలో దాదాపుగా 25 శాతం పూర్తవుతుంది. మిగిలిన కోటాను రోజులో చాలా సులభంగా పూర్తి చేయవచ్చు. కాబట్టి బరువు తగ్గాలని చూస్తున్న వారు నీటి విషయంలో కూడా జాగ్రత్తలు పాటించడం మంచిది. లేదంటే ఎన్ని ప్రయత్నాలు చేసినా బరువు తగ్గలేరు. కనుక నీళ్లను రోజూ తప్పనిసరిగా తగినన్ని తాగాల్సి ఉంటుందని డాక్టర్లు చెబుతున్నారు.

# ప్రశ్నించే హక్కునూ కాలరాస్తరా



ముఖ్యమంత్రి రేవంత్ కార్యాలయంలో మూసీ నది సుందరీకరణ కోసం ఓ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 'మెయిన్‌హార్ట్' అనే సంస్థ పాల్గొన్నది. ఈ సమావేశ అనంతరం మూసీ నది సుందరీకరణ కోసం మెయిన్‌హార్ట్ సంస్థ ముందుకు వచ్చిందని ముఖ్యమంత్రి కార్యాలయం మీడియాకు ప్రకటించింది. అయితే, రాష్ట్ర ప్రజానీకం గమనించవలసిన ముఖ్య విషయం ఏమంటే%ూ% 2024, జనవరి 22 నాడే మెయిన్‌హార్ట్ సంస్థతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుబాయ్‌లో పర్యటించారు. ఒక ప్రైవేట్ కంపెనీకి ఎలాంటి కాంట్రాక్టులు దక్కకముందే, ఎలాంటి సమావేశాలు జరగకముందే రాష్ట్ర ముఖ్యమంత్రి అయిన రేవంత్‌రెడ్డి ఆ ప్రైవేట్ కంపెనీ యజమానితో కలిసి విదేశీ పర్యటన చేయడం ఆశ్చర్యకరం. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం, కన్సల్టెంట్ సర్వీసుల ఎంపిక ప్రక్రియ కోసం నిర్వహించిన టెండర్లపై నాకే కాదు, రాష్ట్ర ప్రజలకు కూడా ఎన్నో సందేహాలు కలుగుతున్నాయి. ఈ టెండర్ ప్రక్రియను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే, కావాలనే 'మెయిన్‌హార్ట్' కంపెనీకి అప్పగించినట్టు అర్థమవుతున్నది. రాజకీయ నాయకుల జోక్యం కారణంగానే రేవంత్ ప్రభుత్వం టెండర్ నిబంధనలను ఉల్లంఘించిందనే ఆరోపణలకు బలం చేకూరుతున్నది. అందుకోసమే ప్రాజెక్టు వ్యయం రూ.50,000 కోట్ల నుంచి ఏకంగా రూ.1.50 లక్షల కోట్లకు పెరిగిందనే చర్చ రాష్ట్రంలో జరుగుతున్నది. అంతేకాదు, ముఖ్యమంత్రి రేవంత్ కూడా పదే పదే 'మెయిన్ హార్ట్' సంస్థ తరఫున ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఈ కంపెనీని తానే ఎంపిక చేసినట్టు చెప్పడం కూడా టెండర్ నిబంధనలను ఉల్లంఘించడమే. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ ప్రభుత్వం మూసీ నదిని సుందరీకరణ చేయబోతున్నదని ప్రకటించారు. ఆ తర్వాతనే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు మూసీ ప్రాజెక్టు మాస్టర్ ప్లాన్ కోసం కంపెనీల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఈ మేరకు ప్రభుత్వం ఆసక్తి గల కంపెనీల నుంచి ఫిబ్రవరి 5న టెండర్లను ఆహ్వానించింది. ఇందులో 10 కంపెనీలు బిడ్లు దాఖలు చేయగా, వాటితో ప్రీ బిడ్ మీటింగ్ నిర్వహించారు. తర్వాత టెండర్ల విషయంలో ఏడు కంపెనీలకు మాత్రమే టెక్నికల్‌గా అర్హత ఉన్నట్టు ప్రకటించారు. ఆ తర్వాత ఏప్రిల్ 10న రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్ (ఆర్‌ఎఫ్‌పీ)ల కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి, జూన్ 24ను ఆఖరి తేదీగా నిర్ణయించింది. అయితే, అర్హులైన ఏడు కంపెనీల్లో ఐదు కంపెనీలు మాత్రమే స్పందించి ఆర్‌ఎఫ్‌పీలను సమర్పించాయి. వాటిలో ఎస్‌ఏఐ కన్సల్టెన్సీ కంపెనీ అతి తక్కువకు బిడ్డింగ్ చేసింది. అయినప్పటికీ ఆరు నెలల తర్వాత సాంకేతిక కారణాలను ఉటంకిస్తూ, ఇతర వివరణలేవీ ఇవ్వకుండానే ఆర్‌ఎఫ్‌పీలను ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసింది. ఎంఆర్‌డీసీఎల్ రద్దుచేసిన ఈ తీరు పలు అనుమానాలకు తావిస్తున్నది. ఈ టెండర్‌లో సాయి కన్సల్టెన్సీ రూ.60 కోట్లకు అతితక్కువగా బిడ్ చేసిన కంపెనీ. ఆ తర్వాత వారం రోజులకు ముందే ప్రభుత్వం మరోసారి ఆర్‌ఎఫ్‌పీలను ఆహ్వానించింది. కానీ, ఆ సమయానికి కేవలం ఎల్‌ఈఏ అసోసియేట్స్, మెయిన్‌హార్ట్ కంపెనీలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందులో ఎల్‌ఈఏ కంపెనీ రూ.141 కోట్లకు బిడ్ దాఖలు చేయగా, మెయిన్‌హార్ట్ కంపెనీ రూ.143 కోట్లకు బిడ్ దాఖలు చేసింది. ఈ లెక్క ప్రకారం మూసీ సుందరీకరణ ప్రాజెక్టును ఎల్‌ఈఏ కంపెనీకే ఎంఆర్‌డీసీఎల్ అధికారులు అప్పగించాల్సి ఉన్నది. కానీ, వారం రోజుల తర్వాత సాంకేతిక కారణాలను చూపుతూ ఎల్‌ఈఏ కంపెనీని తిరస్కరించినట్టు మెయిన్‌హార్ట్ మాత్రమే పోటీలో మిగిలిందని ప్రభుత్వం చెప్పింది. ఆ తర్వాత రూ.141 కోట్ల బిడ్‌తో 'మెయిన్‌హార్ట్'ను ఎల్-1గా ప్రకటించారు. ఈ మూడు అంశాల నేపథ్యంలోనే మూసీ సుందరీకరణ ప్రాజెక్టు-మెయిన్‌హార్ట్ సంస్థ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు కారణమయ్యాయి. అందుకే, రూ.1.50 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టు డీపీఆర్‌ను అందించగలిగే అనేక సంస్థలను ఆకర్షించడంలో ప్రభుత్వం ఎందుకు ఫెయిల్ అయింది? ఈ టెండర్లలో అధిక సంఖ్యలో కంపెనీలు పాల్గొనేలా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదు? వంటి అనుమానాలు ప్రజల్లో సహజంగానే తలెత్తుతున్నాయి, తలెత్తాయి కూడా. అందుకే, ఇంత పెద్ద ప్రాజెక్టు ప్రాపర్టీ మేనేజ్‌మెంట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే విమర్శలు వచ్చాయి. అయితే, పలు సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్టులు తొలగించి, క్షమాపణలు చెప్పాలని 'మెయిన్‌హార్ట్' సంస్థ నాకు లీగల్ నోటీసులు పంపిన విషయం తెలిసిందే. సదరు సంస్థ పంపిన లీగల్ నోటీసుల్లోనే తనపై ఉన్న ఆరోపణలను ఒప్పుకున్నది. అయితే ఈ సందర్భంగా మెయిన్‌హార్ట్ కంపెనీ గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను పంచుకోవాల్సిన అవసరం ఉన్నది. పాకిస్థాన్‌లో జరిగిన రెండు భారీ కుంభకోణాలకు, మెయిన్‌హార్ట్ కంపెనీకి సంబంధాలున్నాయి. రావీ రివర్ ఫ్రంట్ కాంట్రాక్టులో లాహోర్ డెవలప్‌మెంట్ అథారిటీ వాళ్లు మెయిన్‌హార్ట్ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టడం వాటిలో ఒకటి కాగా, ఇండ్ల నిర్మాణానికి సంబంధించి జరిగిన రూ.3,000 కోట్ల కుంభకోణంలో ఈ కంపెనీకి ఇంటర్‌పోల్ రెడ్‌కార్నర్ నోటీసులు జారీ చేయడం రెండ వది. కంపెనీ యజమానులు పరారీలో ఉన్న ట్లు ఆ నోటీసులో పేర్కొనడం గమనార్హం. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా కోర్టు పత్రాల రూపంలో ఉన్నాయి. అంతేకాకుండా, పాట్నా విమానాశ్రయంలో మెయిన్ హార్ట్ కంపెనీ అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు రావడంతో ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కూడా సదరు కంపెనీని బ్లాక్‌లిస్టులో పెట్టింది. వీటికి సంబంధించి ఆర్టీఐ ద్వారా బయటికి వచ్చిన సమాచారం, ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా వాళ్లు కోర్టుకు సమర్పించిన పత్రాలు కూడా ఉన్నాయి. ఝూర?ండ్‌లో కాంగ్రెస్, జేఎంఎం పార్టీలతో కూడిన సంకీర్ణ ప్రభుత్వం ఉన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ ఇండియా కూటమిలో భాగస్వామి. అయినప్పటికీ హేమంత్ సోరేన్ కూడా మెయిన్‌హార్ట్‌పై సీబీఐ విచారణ కోరారు. అంతేకాదు, ఝూర?ండ్‌లో కూడా మెయిన్‌హార్ట్ సంస్థ బ్లాక్‌లిస్ట్‌లో ఉండటం గమనించాల్సిన విషయం. ఒక బాధ్యత గల తెలంగాణ ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన బీఆర్ఎస్‌లో నేను సోషల్ మీడియా కన్వీనర్‌గా కొనసాగుతున్నాను. మా పార్టీ తరఫున టీవీ చర్చల్లోనూ పాల్గొంటాను. అంతేకాదు, ఉస్మానియా యూనివర్సిటీ పరిశోధన విద్యార్థిగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకునే తప్పుడు నిర్ణయాలను విశ్లేషించి ప్రశ్నించే హక్కును ప్రజాస్వామ్యం నాకు కల్పించింది. మూసీ నది సుందరీకరణ కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చవుతాయని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారు. ఆయన రాజకీయ బృందాలను వెంటపెట్టుకొని తెలంగాణ ప్రజల సొమ్ముతో దుబాయ్, లండన్, సియోల్ లాంటి నగరాల్లో కూడా పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే ఎలాంటి డీపీఆర్, డిజైన్ లేకుండానే పేద ప్రజల ఇండ్లను కూల్చివేస్తున్నది. ఒక రాష్ట్ర పౌరునిగా ఇందుకు సంబంధించిన ఏ అంశంలోనైనా ప్రభుత్వాన్ని, ప్రాజెక్టును చేపట్టిన మెయిన్‌హార్ట్ సంస్థను ప్రశ్నించే హక్కు నాకున్నది. అది నా బాధ్యత కూడా. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అనేది రాష్ట్రానికి సంబంధించిన అంశం. అలాంటి కాంట్రాక్టును ఇప్పటికే రకరకాల ఆరోపణలు ఎదుర్కొంటున్న 'మెయిన్‌హార్ట్' సంస్థ దక్కించుకోవడం నన్ను విస్మయానికి గురిచేసింది. అందుకే సదరు కంపెనీకి సంబంధించిన గత చరిత్రను ప్రజలకు చెప్పదలచుకున్నాను. అందులో భాగంగానే ఈ తతంగాన్ని సోషల్ మీడియాలో పోస్టు చేశాను. అందుకే, రాష్ట్ర ప్రభుత్వం కేసులని, లీగల్ నోటీసులని నన్ను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నది. తెలంగాణ ఉద్యమంలోనే ఎన్నో కేసులను ఎదుర్కొన్న నన్ను ఇలాంటి కేసులు ఎలాంటి భయానికి గురిచేయవు. అలాచేయడం కూడా ఈ ప్రభుత్వానికి సరికాదు. ఇది ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమే. తెలంగాణ ప్రజల తరఫున, మూసీ నది పరీవాహక ప్రాంతంలో నివసించే స్థానికుల పక్షాన ఎంతటి న్యాయ పోరాటానికైనా నేను సిద్ధం.

# వానొస్తే కరెంట్ కట్.. గ్రేటర్‌లో నిత్యకృత్యంగా మారిన విద్యుత్ కోతలు



'మణికొండ, పుప్పాలగూడ, డైమండ్‌హిల్స్ ప్రాంతంలో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంది. హెచ్చు తగ్గులతో సరఫరా అవుతుండటంతో ఇంట్లోని గృహోపకరణాలు దెబ్బతిన్నాయి. ఫ్యూజ్ ఆఫ్ కాల్ సెంటర్‌కు ఫోన్ చేసినా స్పందన లేదు.' అని మణికొండకు చెందిన విద్యుత్ వినియోగదారుడు అనిల్ మల్లాడి ఆదివారం ట్విట్టర్‌లో పోస్టు చేశారు.ఇలా ఒక్క మణికొండ ప్రాంతంలోనే కాదు.. గ్రేటర్‌లోని చాలా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం అనేది నిత్యకృత్యంగా మారింది. వర్షం వస్తుందంటే చాలు %ా% కరెంటు పోతుందన్న భయం నగరవాసులను వెంటాడుతూనే ఉన్నది. పది రోజుల నుంచి కురుస్తున్న వానలతో నగరంలో చాలా చోట్ల విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం ఏర్పడుతున్నది. ఇటీవల మధురానగర్ డీ బ్లాక్ ప్రాంతంలో ఏకంగా 28 గంటల పాటు సరఫరా నిలిచిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## చైనాలో మరో భయాంకర వైరస్ గుర్తింపు మెదడుపైనే ఎఫెక్ట్!



చైనాలో మరో కొత్త రకం వైరస్ బయటపడింది. వెట్‌ల్యాండ్ అని పిలవబడే అత్యంత ప్రమాదకరమైన వైరస్‌ను శాస్త్రవేత్తలు కనుగొన్నారు. మెదడు, నాడీ సంబంధిత వ్యాధులకు ఇది కారణమవుతుందని గుర్తించారు.ఈ వెట్‌ల్యాండ్ వైరస్‌ను తొలుత 2019లో గుర్తించారు. మంగోలియాలోని చిత్తడి నేలకు చెందిన ఓ 61 ఏళ్ల వృద్ధుడు అప్పట్లో అనారోగ్యానికి గురయ్యాడు. ఐదు రోజుల పాటు జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు కనిపించాయి. ఈ లక్షణాలు కాస్త అనుమానాస్పదంగా ఉండటంతో పరిశోధకులు అప్రమత్తమయ్యారు. సమీప ప్రాంతాల్లోని దాదాపు 14,600 జీవులను సేకరించి అధ్యయనం చేశారు. వీటిలో దాదాపు రెండు శాతం పరాన్న జీవుల్లో జన్యు పదార్థం ఉన్నట్లు గుర్తించారు.అలాగే మంగోలియా ప్రాంతంలోని 640 మంది అటవీ అధికారుల రక్త నమూనాలను సేకరించి పరిశోధకులు విశ్లేషించారు. అందులో 12 మందిలో ఈ రకమైన వైరస్ ఉన్నట్లు తేలింది. జ్వరం, మైకం, తలనొప్పి, వికారం, విరేచనాలు వంటి లక్షణాలను వారిలో గుర్తించారు. వీరిలో మెదడు, వెన్నెముక ద్రవంలో అధిక తెల్ల రక్త కణాల సంఖ్య కారణంగా ఒక రోగి కోమాలోకి వెళ్లాడు. అయితే చికిత్స తర్వాత వీరంతా కోలుకున్నారు. కానీ ఎలుకలపై ల్యాబ్‌ల్లో చేసిన ప్రయోగాల్లో ప్రాణాంతకమైన ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతుందని గుర్తించారు. ముఖ్యంగా మెదడు, నాడీ సంబంధిత అనారోగ్య సమస్యలు వస్తున్నాయని కనుగొన్నారు. తాజాగా ఈ అధ్యయానికి సంబంధించిన నివేదికను ది న్యూ ఇంగ్లండ్ జర్నల్ ఆఫ్ మెడిసిన్‌లో ప్రచురితమైంది.వెట్‌ల్యాండ్ వైరస్ అనేది క్రిమియన్ కాంగో హెమరేజిక్ ఫీవర్ గ్రూప్‌నకు చెందిన వైరస్. ఇది పరాన్న జీవుల ద్వారా వ్యాపిస్తుంది. పందులు, గొర్రెలు, గుర్రాల్లోనూ ఆర్ఎన్ఏ ఇది వరకే ఉన్నట్లు గుర్తించారు.

# ఆహారంతో ఆక్సిజన్






అత్యధిక స్థాయిలో యాంటిఆక్సిడెంట్లు లభించే పండ్లలో స్ట్రాబెర్రీలు ముందుంటాయి. ఇవి శరీరంలోకి ప్రవేశించే వ్యాధికారక బ్యాక్టీరియాను నాశనం చేస్తాయి. వీటిలోని పాలీఫినాల్ సమ్మేళనాలు.. ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. స్ట్రాబెర్రీల్లో సమృద్ధిగా దొరికే విటమిన్ సి మూలకాలు.. శరీరంలోని పోషక లోపాలను సవరిస్తాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సినంత శక్తి లభించడంతోపాటు ఆక్సిజన్ స్థాయిలూ పెరుగుతాయి.

**మామిడి:** రుచిలోనే కాదు.. మనిషికి ఆరోగ్యాన్ని ప్రసాదించడంలోనూ మామిడి పండు రారాజే! మామిడి పండ్లలో 'బీటా కెరోటిన్' అనే పదార్థం ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో ఇది ఎంతో సాయపడుతుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, విటమిన్ సి.. శరీరానికి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. వీటిని తినడం వల్ల శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్ కూడా పెరుగుతాయి.

# గొప్ప స్నేహం

**క్రీస్తు సందేశం**



మన జీవితంలో ఓ మంచి స్నేహితుణ్ని సంపాదించుకోవడం చాలా కష్టతరం. ఈ స్వార్థ జగత్తులో, ఎవరి బతుకు వారిదే అన్నట్టున్న ఈ రోజుల్లో నిబద్ధత గలిగిన స్నేహితులు కనిపించడం అరుదైన విషయమే! మానవుడికి శుభం కలిగించే మంచి స్నేహం గురించి యోబు భక్తుడు చెబుతూ 'ఆయనతో సహవాసం చేసిన యెడల నీకు సమాధానం కలుగును ఆలాగున నీకు మేలు కలుగును' (యోబు, -22,:-21,) అని ప్రస్తావించాడు. దేవుడితో సహవాసమా? ఎంత గొప్ప భాగ్యం? దేవుడితోనే మాట్లాడుతూ, ఆయనతోనే ఆలోచిస్తూ, చర్చిస్తూ, అన్న పానీయాలు సేవిస్తూ ఆయనతోనే నిరంతరం నివసిస్తూ ఉండటం ఎంతటి అవకాశం!నిజమే ప్రభువుతో కలిసి నడిచిన వారికి, నిత్యం తిరిగిన వారికి అనుక్షణం ఆయన రక్షణ లభిస్తుంది. విడువక, ఎడబాయక మనల్ని కంటికి రెప్పలా కాచి కాపాడతాడు. అంతేకాదు 'నీవు నావాడవు' అని భరోసా ఇస్తాడు. అలా అనగలిగేది ప్రేమ, బాధ్యత ఉన్నవాడే. నీవు దాక్కునే స్థలంలో కూడా రక్షణ కవచంలా పక్షిరెక్కలా కాచి కాపాడే గొప్ప స్నేహితుడు దేవుడు. 'నేను నిన్ను విమోచించి యున్నాను భయపడకుము, పేరుపెట్టి నిన్ను పిలిచియున్నాను.. నీవు నా సొత్తు' (యెషయా 43:1) వాక్యాలు.. గొప్ప స్నేహాన్ని చాటిచెబుతాయి.

## టెల్కోలకు ఊరట టెంప్లెట్స్, కంటెంట్ రిజిస్ట్రేషన్ కోసం గడువు పెంచిన ట్రాయ్




స్పామ్ కాల్స్, స్పామ్ మెసేజ్‌లకు అడ్డుకట్ట వేసేందుకు టెలికం రెగ్యులరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్).. టెల్కోలకు మరొక నెల గడువు పొడిగించింది. వైట్ లిస్టెడ్ కానీ యూఆర్ఎల్స్, ఓటీటీ లింక్స్, ఏపీకే (ఆండ్రాయిడ్ అప్లికేషన్ ప్యాకేజీస్), కాల్ బ్యాక్ నంబర్లకు సంబంధించిన మెసేజ్‌లను నిలిపివేసే విషయమై టెలికం సంస్థలకు రిలీఫ్ కల్పించింది ట్రాయ్. టెలికం సంస్థలు %-% రిలయన్స్ జియో, భారతీ ఎయిర్ టెల్, వొడాఫోన్ ఐడియా- మెసేజ్ టెంప్లేట్స్, కంటెంట్‌లను ఈ నెల 31 లోపు రిజిస్టర్ చేసుకోవాలని ట్రాయ్ ఆదేశించింది. ఈ గడువు సరిపోదని, మరికొంత టైం పెంచాలని టెలికం సంస్థలు కోరారు.తాజాగా మరోమారు గడువు పొడిగించిన ట్రాయ్.. అక్టోబర్ ఒకటో తేదీ తర్వాత గడువు పొడిగించేది లేదని తేల్చి చెప్పింది. టెంప్లేట్స్, కంటెంట్ రిజిస్టర్ కాకుంటే మొబైల్ ఫోన్ యూజర్లకు సందేశాలు పంపడం నిలిపివేస్తామని పేర్కొంది. స్పామ్ కాల్స్, సందేశాలను నివారించడానికి, కంటెంట్ లేదా టెంప్లేట్స్ రిజిస్టర్ చేసుకోవడానికి టెలికం కంపెనీలన్నీ బ్లాక్ చెయిన్ టెక్నాలజీ బేస్డ్ టూల్స్ వినియోగించాల్సి ఉంటుంది. ట్రాయ్ వద్ద రికార్డులకు అనుగుణంగా లేని మెసేజ్ లను అక్టోబర్ నుంచి నిలిపివేస్తారు.

# హైడ్రా కమిషనర్ రంగనాథ్ పై వేటు?



హైదరాబాద్ మహానగరంలో హైడ్రా మొన్నటి నుంచి బీభత్సం సృష్టిస్తున్న సంగతి తెలిసిందే. పొద్దున లేస్తే చాలు హైడ్రా... కూల్చివేతలే టీవీ ఛానల్ లో కనిపిస్తున్నాయి.పేద దానికి ఆనే తేడాలు లేకుండా... ప్రతి ఒక్కరికి నోటీసులు ఇచ్చి మరి అక్రమంగా నిర్మించిన ఇండ్లను అలాగే ఫామ్ హౌస్ లను... ధ్వంసం చేస్తోంది హైడ్రా. 1974 జియోగ్రాఫికల్... మ్యాప్ ఆధారంగా చెరువులను మళ్లీ పునరుద్ధరించేందుకు హైడ్రాను తీసుకువచ్చారు. అయితే 1974 ప్రకారం చూసుకున్నట్లయితే.. చాలావరకు కట్టడాలు... చెరువులోనే జరిగాయి. దీంతో రేవంత్ రెడ్డి అన్నయ్య తిరుపతి రెడ్డి అలాగే నాగార్జున లాంటి వారు తప్పిదాలు చేసి ఎఫ్టిఎల్ పరిధిలో స్థలాలు అలాగే ఇండ్లు కొనుగోలు చేసి ఇప్పుడు అవమానాలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే అక్కినేని నాగార్జున %చీ% కన్వెన్షన్..ను ధ్వంసం చేశారు అధికారులు. రేవంత్ అన్న తిరుపతిరెడ్డి, మురళీమోహన్ లాంటి వారికి కూడా నోటీసులు ఇచ్చారు.అదే సమయంలో పేదవారికి సంబంధించిన ఇండ్లను కూడా ధ్వంసం చేస్తుంది హైడ్రా. ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి కంటే... హైడ్రా కమిషనర్ రంగనాథ్ బాగా హైలైట్ అవుతున్నారు. ఈ తరుణంలోనే తెరపైకి కొత్త విషయం వచ్చింది. అతి త్వరలోనే రంగనాథ్.. ఆ పోస్టు నుంచి బదిలీ కాబోతున్నారట. ఆయన స్థానంలో ఓ డమ్మీ అధికారిని హైడ్రా కమిషనర్ చేయబోతున్నారట. అయితే హైడ్రా కూల్చివేతల వల్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి... వ్యతిరేకత వస్తుందని కాంగ్రెస్ పార్టీ గ్రహించిందని సమాచారం.అందుకే హైడ్రా పవర్సు తగ్గించేందుకు కమిషనర్ను మార్చుతున్నారట. ఇందులో భాగంగానే హైడ్రా తాజాగా కీలక ప్రకటన కూడా చేసింది. ఎఫ్టిఎల్ పరిధిలో ఉన్న నివాస గృహాలను అస్సలు కూల్చబోమని తెలిపింది. ఎఫ్ టి ఎల్ పరిధిలో ఇప్పుడు కడుతున్న కట్టడాలను మాత్రమే ధ్వంసం చేస్తామని ప్రకటన చేశారు రంగనాథ్. ఇక ఈ ప్రకటనతో త్వరలోనే రంగనాదు పై వేటు పడనున్నట్లు వార్తలు వస్తున్నాయి.

# మొబైల్ ఫోన్లతో బ్రెయిన్ క్యాన్సర్ ముప్పుపై తాజా సర్వేలో ఏం తేలిందంటే..!



ఆధునిక జీవితంలో ప్రతి ఒక్కరూ రోజులో ఎక్కువ గంటలు మొబైల్ ఫోన్లతోనే గడుపుతున్నారు. ఫోన్ లేకుండా ఒక్క క్షణం కూడా ఉండలేని వారెంతో మంది. మొబైల్ ఫోన్ల విపరీత వాడకంతో ఎన్నో దుష్పరిణామాలు తప్పవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే మొబైల్ ఫోన్ల వాడకం గురించి తాజా అధ్యయనం వివరాలు కాస్త ఉపశమనం కలిగించేలా ఉన్నాయి. మొబైల్ ఫోన్లతో బ్రెయిన్ క్యాన్సర్ ముప్పు పెరగదని ఈ అధ్యయనం స్పష్టం చేసింది.మొబైల్ ఫోన్లు, బ్రెయిన్ క్యాన్సర్ మధ్య ఎలాంటి సంబంధం లేదని ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔనూ%) రివ్యూ వెల్లడించింది. గత కొద్ది దశాబ్దాలుగా మొబైల్ ఫోన్ వాడకం విపరీతంగా పెరిగినా అదే స్థాయిలో బ్రెన్ క్యాన్సర్ల కేసులు పెరగలేదని పేర్కొంది. పదేండ్లకు పైగా మొబైల్ ఫోన్లు వాడుతున్న వారు, మొబైల్ ఫోన్లతో ఎక్కువ సమయం గడిపేవారిలోనూ బ్రెయిన్ క్యాన్సర్ కేసుల సంఖ్య పెరగలేదని గుర్తించారు. 1994, 2022 మధ్య న్విహించిన 63 అధ్యయనాలను ఈ రివ్యూ పరిశీలించింది. ఆస్ట్రేలియా ప్రభుత్వ రేడియేషన్ ప్రొటెక్షన్ అథారిటీ నిపుణులు సహా పది దేశాల నుంచి 11 మంది పరిశోధకులు ఈ రీసెర్చ్‌ను చేపట్టారు.మొబైల్ ఫోన్లు, టీవీలు, బేబీ మానిటర్స్, రాడార్ వంటి పరికరాల్లో ఉపయోగించే రేడియోఫ్రీక్వెన్సీ రేడియేషన్ ప్రభావాలపై ఈ రివ్యూ ప్రధానంగా దృష్టిసారించింది. ఈ అధ్యయనంలో మొబైల్ ఫోన్ల వాడకానికి, బ్రెయిన్ క్యాన్సర్‌కు ఎలాంటి సంబంధం వెల్లడికాలేదని అధ్యయన సహ రచయిత, యూనివర్సిటీ ఆఫ్ అక్లాండ్, న్యూజిలాండ్ క్యాన్సర్ ఎపిడమాలజీ నిపుణులు ప్రొఫెసర్ మార్క్ ఎల్వుడ్ తెలిపారు. ఇక ఇతర రకాల క్యాన్సర్‌లకు సంబంధించిన అధ్యయనం వేరొక నివేదికలో పొందుపరిచామని చెప్పారు.

# సమస్యా నీదే పరిష్కారమూ నీదే!


**గీతా వాక్యం**

**న కాంక్షే విజయం కృష్ణ! న చ రాజ్యం సుఖానిచ!**
**కింనో రాజ్యేన గోవింద! కిం భోగైర్జీవితేన వా?**



'కృష్ణా! నాకు విజయంపై కోరికలేదు. ఓ! గోవిందా.. నాకు ఈ రాజ్యంతో గానీ, భోగాలతో గానీ, జీవితంతో గానీ ఏ విధమైన ప్రయోజనం లేదు!' అంటూ కురుక్షేత్రంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు. అది కురుక్షేత్రం. అంటేనే కార్యక్షేత్రం. అక్కడ కర్తవ్యాన్ని నిర్వహించాలే కానీ, సొంత భావనలకు అవకాశం ఉండదు. క్షత్రియుడిగా అర్జునుడి కర్తవ్యం ధర్మహాని జరుగుతున్న సమయంలో, అధర్మాన్ని నిగ్రహించి ధర్మాన్ని సంస్థాపించడం. నిర్దేశిత ధర్మాచరణకు సిద్ధమై కురుక్షేత్రానికి వచ్చిన అర్జునుడు.. ఇరుసైన్యాలలో తనవారిని చూసి, విమోహియై అస్త్రసన్యాసం చేస్తున్నాడు. కార్యాచరణవేళ సమర్థుడైన వ్యక్తి అస్త్రసన్యాసం చేయడం అవాంఛనీయం.లక్ష్యం నిర్దేశితమైంది. వనరులు సమకూర్చుకున్నారు. యోజనా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. ఎవరి బాధ్యతలు వారికి అప్పగించడం జరిగింది. అర్జునుడి కార్య నిర్వహణా దక్షత, ధైర్య సాహసాలు, ప్రజ్ఞాపాటవాలు, గతంలో తాను సాధించిన విజయాలు ప్రాతిపదికగా.. అతణ్ని పూర్తిగా నమ్మి ఏడు అక్షౌహిణులతో పదకొండు అక్షౌహిణుల సైన్యాన్ని ఎదిరించడానికి రంగం సిద్ధమైంది. ఆ సమయంలో అర్జునుడు అస్త్రసన్యాసం చేశాడు.ఇక్కడ కృష్ణా, గోవిందా అనే రెండు సంబోధనలు ముఖ్యమైనవి. 'కృష్..' అనేది భూవాచకం. భూమి ఫలితాన్నిస్తుంది. భూమి కృషికి, కర్తవ్యపాలనకు సంకేతం. 'ణ' కారం నివృత్తి మార్గం. ఫలితాపేక్షతో చేసే కృషి వల్ల మోక్షం రాదు. ఫలితాపేక్షలేకుండా ఎవరైతే కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహిస్తారో వారికి మోక్షం వస్తుంది. 'నేను చంపుతున్నాను' అనే కర్తృత్వ భావన అర్జునుడిలో ఉంది.గోవిందా అనడంలో%ా% 'గో' శబ్దం ఇంద్రియాలకు ప్రతీక. ఇంద్రియాలను జయించిన వారికి శాశ్వతమైన ఆనందాన్ని ఇచ్చేవాడు గోవిందుడు. ఇంద్రియాలను జయించడం అంటే ఇంద్రియాల పని విధానాన్ని అవగాహన చేసుకొని, వాటిని ప్రభావవంతంగా ఉపయోగించుకోవడం మాత్రమే. జీవితమనే మరొక పదం ఉన్నది ఇందులో. బతకడం వేరు, జీవించడం వేరు. జీవించడంలో ప్రయోజనం ఉంది. అర్థవంతమైన, ప్రయోజనకరమైన, ఆనందకరమైన, అభ్యుదయకారకమైనది జీవితం. సుఖభోగాలు రెండూ భౌతిక జీవితానికి సంబంధించినవే. ప్రలోభానికి గురిచేసేవే. రాజ్యమూ శాశ్వతం కాదు. 'అశాశ్వత రాజ్యభోగాల కోసం, అయినవారిని అంతమొందించడం యుక్తమా?' అని సంశయిస్తున్నాడు అర్జునుడు.అర్జునుడు ఇప్పుడు తన సమర్థత కన్నా తక్కువ స్థాయి భావాలని ప్రదర్శించి అవే ఉదాత్తమైనవిగా భ్రమపడుతున్నాడు. తనకు యుద్ధాలు కొత్తనా? ఎన్నో యుద్ధాలలో పాల్గొని జైత్రయాత్రలు చేశాడు. ఆ యుద్ధాలలో ఎందరు చనిపోలేదు? పిరికివాడా.. అంటే కాలకేయ నివాత కవచాది రాక్షసులను నిగ్రహించాడు. ఇంద్రుని అర్థ సింహాసనాన్ని అధిష్ఠించాడు. భౌతిక సంపదల పట్ల ఉదాసీనత మోక్షానికి అవసరమే! కానీ, అర్జునుడిలో ఇంకా అలాంటి మానసికస్థితి ఉత్పన్నం కాలేదు. అతని మనసు, బుద్ధి కలత చెంది ద్వైదీ భావనలతో సంక్షుభితమై అయోమయంలో ఉన్నాయి. కర్తవ్యంపై అసంతృప్తితో కూడిన వేదన కలిగింది. విభ్రమకు లోనైన మనసుతో తనది కారుణ్య భావన అనే ముసుగులో నిర్వికారతను ఆశ్రయించాడు. అర్జునుడు ధర్మ స్థాపనలో అనివార్యమైతే యుద్ధంలో ఎవరినైనా ఎదిరించాలే కానీ, క్లీబత్వాన్ని చూపకూడదనే జ్ఞానం లేనివాడా? అంటే కాదు. మరి ఎందుకా నిర్వేదన? మనసు చంచలమైనప్పుడు సందిగ్ధత పలకరిస్తుంది. ఆ సమయంలోనే మార్గదర్శకుడు అవసరమవుతాడు. వ్యక్తిలో సహజ స్థితియైన చేతన వెలుగు చూడాలి. దానికి ప్రేరణనిస్తూ వ్యక్తిని కర్తవ్యపరాయణుడిని చేసే దిశలో నడిపించేది భగవద్గీత.

# శ్రీవరసిద్ధి వినాయకస్వామినే నమః ధ్యాయామి ధ్యానం సమర్పయామి







(కింది శ్లోకం చదువుతూ స్వామిపై అక్షతలు వేస్తూ నమస్కరించాలి) ఆవాహనం శ్లో? అత్రాగచ్ఛ జగద్వంద్య సురరాజార్చితేశ్వర అనాథనాథ సర్వజ్ఞ, గౌరీగర్భ సముద్భవ ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః ఆవాహయామి ఆవాహనం సమర్పయామి (కింది శ్లోకం చదువుతూ స్వామిపై అక్షతలు వేస్తూ నమస్కరించాలి)ఆసనం శ్లో? మౌక్తికైః పుష్యరాగైశ్చ నానారత్నైర్విరాజితం రత్న సింహాసనం చారు ప్రీత్యర్థం ప్రతిగృహ్యతాం ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః నవరత్న ఖచిత స్వర్ణసింహాసనార్థం-హరిద్రాక్షతాన్ సమర్పయామి.(కింది శ్లోకం చదువుతూ పుష్పముతో గణేశుని చేతులపై నీళ్లు చల్లాలి) అర్ఘ్యం శ్లో? గౌరీపుత్ర నమస్తేస్తు శంకరస్య ప్రియనందన గృహాణార్ఘ్యం మయాదత్తం గంధపుష్పాక్షతైర్యుతం ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః హస్తయోః అర్ఘ్యం సమర్పయామి (కింది శ్లోకం చదువుతూ పుష్పముతో గణేషుని పాదాలపై నీళ్లు చల్లాలి)పాద్యం శ్లో? గజవక్త్ర నమస్తేస్తు సర్వాభీష్టప్రదాయక భక్త్యాపాద్యం మయాదత్తం గృహాణ ద్విరదానన ?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః పాదయోః పాద్యం సమర్పయామి ఆచమనీయం శ్లో? అనాథనాథ సర్వజ్ఞ గీర్వాణ వరపూజిత గృహాణాచమనం దేవ తుభ్యం దత్తం మయా ప్రభో?ఓం శ్రీ వరసిద్ధి వినాయకాయ నమః ముఖే: శుద్ధ ఆచమనీయం సమర్పయామి ఏకబిగిన రాసేశాడు తెలివితేటలకు గణపతిని ప్రతీకగా భావిస్తారు. వ్యాసుడు చెప్పిన మహాభారతాన్ని రాసింది ఆయనే. వ్యాసుడు భారతం రాయడానికి సర్వజ్ఞుడైన ఒక లేఖకుడు కావాలనుకున్నాడు. వినాయకుడి కన్నా సమర్థుడైన లేఖకుడు మరెవరూ ఉండరని భావించాడు. తాను చెబుతుంటే మహాభారతం రాసి పెట్టాల్సిందిగా గణేశుడిని అడిగాడు వ్యాసుడు. అయితే, గణపతి వెంటనే సమ్మతించలేదు. వ్యాసుడికి పరీక్ష పెట్టాలనుకున్నాడు. 'మహర్షి తన మనోఫలకంపై దర్శించిన విషయాలు చెబుతారా? పాండిత్య ప్రదర్శన చేస్తారా?' తెలుసుకోవాలని భావించాడు.మహాభారతం రాయడానికి అంగీకరిస్తూనే ఒక షరతు విధించాడు. 'మీరు ఆపకుండా చెబితేనే రాస్తాను, ఎక్కడ తటపటాయించినా ఘంటం పక్కన పెట్టేస్తాను, మళ్లీ ముట్టుకోను' అంటాడు. అందుకు వ్యాసుడు అంగీకరిస్తాడు. అలా లక్షకుపైగా శ్లోకాలు ఉన్న మహాభారతాన్ని ఆపకుండా చెప్పాడు. వ్యాసుడు చెప్పింది చెప్పినట్టుగా ఆపకుండా కావ్యాన్ని పూర్తిగా రాశాడు గణేశుడు.

### ధర్మసందేహం

గణపతికి కుడుములు, ఉండ్రాళ్లు నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారు?'లక్ష్యం లక్షప్రదో లక్ష్యో లయస్థో లడ్డుకప్రియః లాసప్రియో లాస్యపరో లాభకృల్లోక విశ్రుతః?'అంటుంది గణపతి సహస్రనామ స్తోత్రం. లోకఖ్యాతి గడించిన వినాయకుడిని 'లడ్డుకప్రియః' అని గణేశ పురాణమూ చెబుతున్నది. అందుకే వినాయకుడికి ఉండ్రాళ్లు, కుడుములు, మోదక్‌లతోపాటు లడ్డూలనూ నివేదనగా సమర్పిస్తారు'ముదాకరాత్త మోదకం, సదా విముక్తి సాధకం' అని గణేశ పంచరత్న స్తోత్రంలో గజాననుడిని స్తుతించారు ఆదిశంకరాచార్యులు. 'మోదకాలను నైవేద్యంగా పెట్టగానే ఆనందించే దైవమా!' అని కీర్తించారు. గణపతికి ఇష్టమైన కుడుముల గురించి పురాణాల్లోనూ ఒక కథ ప్రచారంలో ఉంది.ఒకసారి బాల గణపతితో కలిసి శివపార్వతులు అరణ్యంలో సంచరిస్తుంటారు. గణేశుడికి ఆకలి వేయడంతో సమీపంలో ఉన్న అత్రి మహాముని ఆశ్రమానికి వెళ్తారు. వారికి ఘనమైన అతిథ్యం ఇస్తారు అత్రి మహర్షి, అనసూయాదేవి దంపతులు. ఆకలిగా ఉన్న బాల వినాయకుడికి పంచభక్ష్య పరమాన్నాలు చేసి వడ్డిస్తుంది అనసూయాదేవి.ఎంత తిన్నా, బొజ్జ గణపయ్య ఆకలి తీరదు. అప్పుడు ఆ ఇల్లాలు వరిపిండితో చేసిన కుడుము ఒకటి ఇస్తుంది. అది తినగానే గణపతి బొజ్జనిండి 21సార్లు త్రేన్చాడట! అప్పటినుంచి 21 కుడుములు, 21 ఉండ్రాళ్లు గణపతికి నైవేద్యంగా పెట్టి, ఒక్కోటి గణపతికి ఇచ్చి, పదేసి చొప్పున దానం చేసి, మిగతావాటిని ప్రసాదంగా తీసుకుంటారు. వినాయక మంటపాల్లో కుడుములకు ప్రతిగా లడ్డూను స్వామివారికి నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది.

Aruna Bhumi Telugu Daily RNI APTEL/25/A1236
అరుణభూమి
ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు జాతీయ తెలుగు దినపత్రిక





# రాజస్థానీ కన్నెలా జాన్వీ హొయలు

బాలీవుడ్ లో ఫ్యాషనిస్టాలు ఎందరు ఉన్నా అందరినీ డామినేట్ చేసేస్తోంది జాన్వీ కపూర్. జిమ్‌కి వెళ్లినా లేదా యోగా సెషన్స్, మార్కెట్ ప్లేస్ .. ఇంకేదైనా ఫిల్మీ ఈవెంట్ కి అటెండయినా, అక్కడ కళ్లన్నీ జాన్వీపైనే. షో స్టాపర్ గా, ఫ్యాషన్ గేమ్ ఛేంజర్ గా తనను తాను ప్రెజెంట్ చేసుకోవడంలో జాన్వీ కపూర్ ఎప్పుడూ తన ప్రత్యేకతను చాటుకుంటూనే ఉంది. ఈసారి కూడా తనదైన యూనిక్ లుక్ తో యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాజాగా ఇన్ స్టాలో మరో క్లాసిక్ లుక్ ని షేర్ చేయగా యువతరం మతులు పోగొడుతోంది. ఇది రాజస్తానీ కళంకార్ రూపం. కాటుక కళ్లు, వాలు జడ.. తీక్షణమైన చూపులతో.. అందమైన డిజైనర్ బ్లూ లెహంగాలో జాన్వీ ముగ్ధ మనోహర రూపం అందరినీ ఆకట్టుకుంటోంది. దీనికి వెడ్డింగ్ సీజన్ అంటూ సింపుల్ క్యాప్షన్ ని ఇచ్చింది జాన్వీ. ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ రాజస్థానీ జర్ధోసి, కళంకార్ ల మిశ్రమంతో రూపొందించిన ఈ ప్రత్యేకమైన డిజైనర్ డ్రెస్ యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది. ఇక ఈ భారీతనం నిండిన డిజైనర్ లెహంగాకు తగ్గట్టే మెడలో ధరించిన హారం కూడా భారీతనంతో ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. తన భుజాల మీదుగా పొడవాటి దుపట్టా మరో ప్రత్యేక ఆకర్షణ. ఈ దుపట్టాను ఎరుపు రంగు కళంకారీ డిజైన్, నీలి రంగు కళంకారీ జర్ధోసి డిజైన్ తో ఎంతో లావిష్ గా తీర్చిదిద్దారు. జాన్వీ ధరించిన బ్లూ కలర్ దుపట్టాపై ఎరుపు రంగు గులాబీల ప్రింట్ కూడా మరింత అందాన్ని పెంచింది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! జాన్వీని చూడగానే రాజస్థానీ కన్నె సోయగం మతులు చెడగొడుతోంది! అంటూ బోయ్స్ కామెంట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ లుక్ కాదు.. సంథింగ్ స్పెషల్ లుక్! అంటూ చాలా మంది అభిమానులు కితాబిచ్చేస్తున్నారు. రొటీన్ కి భిన్నంగా జాన్వీ కపూర్ తనను తాను ఎలివేట్ చేసుకుంటున్న తీరుకు చాలా మంది ఫిదా అయిపోయామని ప్రకటిస్తున్నారు. మొత్తానికి జాన్వీ కొత్త లుక్ కి అద్భుత స్పందన వచ్చింది. ఫ్యాషన్ సెన్స్ పరంగా ట్రెండ్స్ ని ఫాలో చేయడంలో జాన్వీ కపూర్ ఇతర నాయికల కంటే చాలా అడ్వాన్స్ డ్ గా ఉంది. బాలీవుడ్ లో జాన్వీతో పాటు, చాలా మంది నటవారసురాళ్లు తెరంగేట్రం చేసారు. సారా అలీఖాన్, అనన్య పాండే, తారా సుతారియా లాంటి సీనియర్ భామలకు కూడా జాన్వీ ఫ్యాషన్ సెన్స్ పరంగా తీవ్రమైన పోటీని ఇస్తోంది. ఇక ఖుషి కపూర్ తన సోదరి జాన్వీని ఫాలో చేసేందుకు ప్రయత్నిస్తున్నానని చెప్పింది. మొత్తానికి ఫ్యాషనిస్టా వైబ్ గురించి ప్రస్థావించాలంటే నేటితరం భామలు జాన్వీని తలుచుకోవాల్సిందే. అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? %ూాఃజవతీఅంవఎవత్% కెరీర్ మ్యాటర్ కి వస్తే, జాన్వీకపూర్ తదుపరి పెద్ది చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. దేవరలో ఎన్టీఆర్ సరసన నటించిన జాన్వీ వెంటనే చరణ్ సరసన పెద్దిలో అవకాశం దక్కించుకుంది. జాన్వీకి ఇద్దరు అగ్ర హీరోల సరసన బ్యాక్ టు బ్యాక్ నటించే అవకాశం వచ్చింది. ఎన్టీఆర్- కొరటాల దేవర 2 ని ప్రకటించిన సంగతి తెలిసిందే. బాలీవుడ్‌లో ఇటీవలే సన్నీ సంస్కారికి తులసీ కుమారి%-% చిత్రంలో నటించింది. రోమ్ కామ్ జానర్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా ఆడింది.




రాజస్థానీ జర్ధోసి, కళంకార్ ల మిశ్రమంతో రూపొందించిన ఈ ప్రత్యేకమైన డిజైనర్ డ్రెస్ యువతరాన్ని విపరీతంగా ఆకర్షిస్తోంది.



## అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..?

తెలుగులో రిజల్ట్ తో సంబంధం లేకుండా అవకాశాలు అందుకుంది శ్రీ లీల. ధమాకా హిట్ తర్వాత వరుస సినిమాలు చేసిన అమ్మడు సరైన ఫలితాలు రాబట్టుకోలేదు. ఐతే అమ్మడు మాత్రం ఇప్పటికీ తన ప్రయత్నాలు కొనసాగిస్తుంది. రీసెంట్ గా వచ్చిన మాస్ జాతరతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కాలని చూసినా కూడా అది జరగలేదు. ఐతే శ్రీలీల తెలుగుతో పాటు హిందీలో సినిమాలు చేస్తుంది. తమిళ్ లో తొలి సినిమా పరాశక్తితో వస్తుంది. శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా.. %ూాశ్రీంశీ =ఝుః% – 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాను సుధ కొంగర డైరెక్ట్ చేస్తున్నారు. సినిమాలో శివ కార్తికేయన్ స్టూడెంట్ లీడర్ గా కనిపించనున్నారు. తమిళ్ లో శ్రీలీలకు తొలి అవకాశం గా పరాశక్తి వచ్చింది. ఈ సినిమాతో ఎలాగైనా కోలీవుడ్ లో తన టాలెంట్ ప్రూవ్ చేయాలని చూస్తుంది. తెలుగు సినిమాల్లో శ్రీలీల డ్యాన్స్ లకు ఆడియన్స్ ఫిదా అవుతున్నారు. కానీ యాక్టింగ్ పరంగా ఆమెకు సరైన గుర్తింపు రావట్లేదు. అందుకే కోలీవుడ్ లో కొత్తగా కెరీర్ స్టార్ట్ చేసిన శ్రీ లీల బలమైన పాత్రలు, యాక్టింగ్ కి స్కోప్ ఉన్న రోల్స్ తో మెప్పించాలని చూస్తుంది. పరాశక్తి సినిమాతో శ్రీ లీల తమిళ్ లో తన సత్తా చాటాలని చూస్తుంది. సినిమా నుంచి వచ్చిన టీజర్ ఇంట్రెస్టింగ్ గా అనిపించగా రీసెంట్ గా పరాశక్తి నుంచి ఒక సాంగ్ కూడా రిలీజైంది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో.. పరాశక్తి సినిమా 2026 సంక్రాంతి రేసులో రిలీజ్ లాక్ చేశారు. ఈ సినిమాతో శివ కార్తికేయన్ భారీ టార్గెట్ పెట్టుకున్నట్టు తెలుస్తుంది. శ్రీ లీల కూడా ఈ సినిమాతో హిట్ టార్గెట్ పెట్టుకుంది. శ్రీ లీల హిందీలో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది. అక్కడ కూడా అమ్మడు తన డ్యాన్స్ అండ్ యాక్టింగ్ తో బీ టౌన్ ఆడియన్స్ ని మెప్పించాలని చూస్తుంది. శ్రీ లీల టాలెంట్ ని పర్ఫెక్ట్ గా వాడుకునే ఛాన్స్ కోసం ఎదురుచూస్తుంది అమ్మడు. తమిళ్ లో పరాశక్తితో అమ్మడికి మంచి క్రేజ్ వచ్చేలా ఉంది. రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో. కెరీర్ కాస్త అటు ఇటుగా ఉన్న టైం లోనే కాస్త ఎక్కువ జాగ్రత్త పడాల్సి ఉంటుంది. పరాశక్తి విషయంలో శ్రీలీల మాత్రం చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు అర్ధమవుతుంది. ఈ సినిమా రిలీజ్ తర్వాత శ్రీలీలకు కచ్చితంగా తమిళ్ లో వరుస ఛాన్స్ లు వచ్చి తీరేలా ఉన్నాయి. శివ కార్తికేయన్ మదరాసి మిస్ ఫైర్ అయ్యింది కాబట్టి పరాశక్తితో సర్ ప్రైజ్ చేయాలని చూస్తున్నాడు. ఆకాశమే హద్దు సినిమాతో మెప్పించిన డైరెక్టర్ సుధా ఈ సినిమాతో ప్రేక్షకులను మెప్పిస్తుందో చూడాలి.

## రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో..



మాస్ మహారాజా రవితేజకు ఈ మధ్య టైమ్ అస్సలు కలిసి రావడం లేదు. ఆయన బలం, బలగం అయిన 'మాస్' జానరే ఆయనకు పెద్ద దెబ్బ కొడుతోంది. పోలీస్ క్యారెక్టర్స్ తో ఇంతకుముందు మంచి సక్సెస్ అందుకున్నారు. కానీ ఈసారి ఆ సెంటిమెంట్ కూడా వర్కౌట్ కాలేదు. రీసెంట్‌గా రిలీజైన 'మాస్ జాతర' సినిమాకు వచ్చిన రెస్పాన్స్ చూసి ఇండస్ట్రీ మొత్తం షాక్ అయింది. రొటీన్, అవుట్‌డేటెడ్ కంటెంట్‌తో వస్తున్నారనే విమర్శలు గట్టిగా వినిపించాయి. వరుస ఫ్లాపులతో ఆయన మార్కెట్ పూర్తిగా డల్ అయిపోయిందని, ఇక రవితేజ స్పీడుకు బ్రేకులు పడ్డాయనే కామెంట్స్ కూడా వచ్చాయి. కానీ, రవితేజ మాత్రం తన స్పీడ్ ఎక్కడా తగ్గించడం లేదు. ఫ్లాపులతో సంబంధం లేకుండా, ఆయన వరుసగా సినిమాలు సైన్ చేసుకుంటూ వెళ్తున్నట్లు కనిపిస్తోంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ ఇప్పటికే ఆయన చేతిలో నాలుగు ప్రాజెక్టులు ఉన్నాయి. లైనప్‌ను లోతుగా చూస్తే, అసలు స్ట్రాటజీ ఇప్పుడు అర్థమవుతోంది. ఇలాంటి రొటీన్ సినిమాలు ఇంక ఉండవేమో అన్నట్లుగా తన రూట్ మార్చేశారు. ఆయన సైన్ చేస్తున్నవి రొటీన్ సినిమాలు కావు, అన్నీ జానర్లను మార్చి కొడుతున్నవే. ఇది సినిమా సినిమాకూ గ్యాప్ ఇవ్వడం కాదు, జానర్ జానర్‌కూ గ్యాప్ ఇచ్చే కొత్త ప్లాన్. ప్రస్తుతం మాస్ రాజా చేతిలో ఉన్న '76' సినిమాను కిషోర్ తిరుమల డైరెక్ట్ చేస్తున్నాడు. ఇది పక్కా 'ఫ్యామిలీ కామెడీ డ్రామా'. 'భర్తమహాశయులకు విజ్ఞప్తి' అనే టైటిల్‌తో, 2026 సంక్రాంతికి ఫ్యామిలీ ఆడియెన్స్‌ను టార్గెట్ చేస్తున్నారు. ఇది రెగ్యులర్ యాక్షన్ సినిమా కాదు. ఆ తర్వాత లైనప్ ఇంకా ఆసక్తికరంగా ఉంది. 'నిన్ను కోరి', 'మజిలీ' లాంటి క్లాస్ లవ్ స్టోరీలు తీసిన శివ నిర్వాణతో '77' చేస్తున్నాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే, శివ నిర్వాణ కూడా తన జానర్ మార్చి, రవితేజతో ఒక 'థ్రిల్లర్' చేస్తున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ ప్రాజెక్ట్, రవితేజను కొత్త కోణంలో చూపించడం ఖాయం. %ూాశ్రీంశీ =ఝుః% – ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ఈ రెండు మాత్రమే కాదు, '78' ఏకంగా ఒక 'సూపర్ హీరో డ్రామా'. '%హీూణ%' ఫేమ్ కళ్యాణ్ శంకర్ ఈ సినిమాకు డైరెక్టర్. ఇక ఫైనల్‌గా, 'బింబిసార' లాంటి విజువల్ వండర్ ఇచ్చిన వశిష్టతో ఒక 'సైన్స్.ఫిక్షన్' డ్రామా కోసం చర్చలు జరుగుతున్నాయి. ఈ కథ మొదట రామ్ చరణ్ కోసం రాసుకున్నారట. అంటే, ఫ్యామిలీ, థ్రిల్లర్, సూపర్ హీరో, సైన్స్ ఫిక్షన్.. ఇలా రవితేజ లైనప్ మొత్తం కొత్త జానర్లతో నిండిపోయింది. ఫ్లాపులు వస్తున్నా, ఆయన ఖాళీగా కూర్చోలేదు, తనను తాను పూర్తిగా రీ ఇన్వెంట్ చేసుకునే పనిలో పడ్డాడని అర్థమవుతుంది.

## బీచ్‌లో రకుల్ ప్రీత్ స్టన్నింగ్ ఫోజ్

**తనదైన అందం, అద్భుత రూపలావణ్యంతోను రకుల్ ప్రీత్ మనసులను గెలుచుకుంటోంది.**




రకుల్ ప్రీత్ సింగ్ పరిచయం అవసరం లేదు. దక్షిణాదిన అగ్ర కథానాయికగా ఓ వెలుగు వెలిగిన రకుల్ ఫిట్నెస్ ఫ్రీక్ గాను ప్రజల మనసులపై చెరగని ముద్ర వేసింది. నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన తర్వాత రకుల్ లైఫ్ స్టైల్ పూర్తిగా మారిపోయిన సంగతి తెలిసిందే. జాకీ భగ్నానీ కూడా రకుల్ మాదిరిగానే ఫిట్నెస్ ఫ్రీక్ కావడంతో, ఈ జంట భారతదేశంలో అత్యంత ఫిట్టెస్ట్ కపుల్ గా పురస్కారాలను కూడా గెలుచుకున్నారు. హెల్దీ ఇండియా ప్రచారంలో ప్రధాని మోదీ ప్రశంసలను ఈ జంట అందుకున్నారు. ముఖ్యంగా రకుల్ అద్భుతమైన సమయపాలన, క్రమశిక్షణతో ఎల్లపుడూ తన అభిమానులకు ఫిట్నెస్ గోల్స్ ని సెట్ చేస్తూనే ఉంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ తనదైన అందం, అద్భుత రూపలావణ్యంతోను రకుల్ ప్రీత్ మనసులను గెలుచుకుంటోంది. ఇటీవల ఈ పంజాబీ బ్యూటీ ప్యూర్ ప్రెజెన్స్ అవార్డును గెలుచుకుంది. ఈ పురస్కారం కోసం పలువురు భామలు పోటీపడగా, చివరికి అవార్డ్ రకుల్ నే వరించింది. బాలీవుడ్ లో నిజమైన అందగత్తె ఎవరు? అనే చర్చకు ఇది దారితీసింది. దీపికా పదుకొనే, కృతి సనన్, అలియా భట్, రకుల్ ప్రీత్ సింగ్‌లను పరిశ్రమ స్వచ్ఛమైన అందగత్తె లుగా భావిస్తున్నట్టు మెజారిటీ అభిమానులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ భామలు సహజ సౌందర్యానికి ప్రతీకలు అంటూ కితాబిచ్చేస్తున్నారు. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! తాజాగా రకుల్ ప్రీత్ తన అభిమానుల కోసం సోషల్ మీడియాల్లో ఓ స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేసింది. ఈ ఫోటోషూట్ కోసం ప్రత్యేకించి బీచ్ ఇసుకలో ఒక సెట్ ని కూడా డిజైన్ చేయడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. రకుల్ అందమైన చారల చొక్కా, దానికి కాంబినేషన్ గా థై స్లిట్ డెనిమ్స్ ఫ్రాక్‌ని ధరించి సంథింగ్ స్పెషల్ గా కనిపిస్తోంది. రకుల్ తన మెడలో ధరించిన ప్రత్యేకమైన డిజైనర్ ఆభరణాన్ని హైలైట్ చేసిన తీరు అందరి దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ స్పెషల్ లుక్ ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారుతోంది. అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? నేటి ప్రజలు పరిపూర్ణత కంటే వాస్తవికత వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. రకుల్ సహజ సౌందర్యం, ప్రత్యేక లక్షణాలు, అద్భుతమైన ఎక్స్ ప్రెషన్స్ కి ఫిదా అయిపోయామని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒరిజినల్ ఎక్స్ ప్రెషన్స్ తో ఆకట్టుకునే రకుల్ ను ఆరాధిస్తున్నారని చాలా మంది నెటిజనులు తాజా పోస్ట్ పై వ్యాఖ్యానిస్తున్నారు. రకుల్ ఫిల్టర్ లెస్ సౌందర్యానికి ఫిదా అయిపోయామని కొందరు ఫ్యాన్స్ ప్రశంసలు కురిపిస్తున్నారు. రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో.. కెరీర్ మ్యాటర్‌కి వస్తే.. 2009లో గిల్లీ అనే చిత్రంతో కథానాయికగా కెరీర్ ప్రారంభించిన రకుల్ ప్రీత్, 16ఏళ్ల కెరీర్ లో ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించింది. గత ఏడాది ఆయలాన్, ఇండియన్ 2 లాంటి భారీ చిత్రాల్లో నటించింది. 2025లో మేరే హజ్బెండ్ కి బివి లో అంతర ఖన్నా అనే పాత్రలో అద్భుతంగా నటించింది. ప్రస్తుతం అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే సీక్వెల్‌లో నటిస్తోంది. పతి పత్ని ఔర్ వో దో ఇండియన్ 3 లాంటి భారీ చిత్రాల్లోను రకుల్ నటించాల్సి ఉంది. తదుపరి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

## ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్




రష్మిక నుంచి ఈ ఏడాది చివర్లో రాబోతున్న మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ ఏడాది నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి అంతా బాగా జరుగుతోంది. బాలీవుడ్ మూవీ ఛావాతో ఈ ఏడాదిని ఆరంభించి బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. రష్మిక మందన్న ఈ ఏడాదిలో చేసిన అన్ని సినిమాలు కమర్షియల్‌గా మినిమం గ్యారెంటీ అన్నట్లుగా వసూళ్లు సాధించాయి. సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా డిజాస్టర్ టాక్ దక్కించుకున్నప్పటికీ వంద కోట్లకు పైగా వసూళ్లు సాధించడం ద్వారా కమర్షియల్‌గా పర్వాలేదు అనిపించుకుంది. కుబేరా సినిమాతోనూ వంద కోట్లు, అంతకు మించి వసూళ్లు సాధించిన రష్మిక మందన్న ఇటీవల బాలీవుడ్ మూవీ థామాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. హిందీ ప్రేక్షకులను థామా సినిమా ఆకట్టుకోవడంలో విఫలం అయ్యింది అంటూ విమర్శలు వచ్చాయి. కానీ సినిమా వసూళ్ల పరంగా మాత్రం డీసెంట్‌గానే నిలిచింది. థామా సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ ఓపెనింగ్స్ రాబట్టడంలో రష్మిక కీలక పాత్ర పోషించింది. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ది గర్ల్ ఫ్రెండ్ సినిమా సెన్సార్ కంప్లీట్ రష్మిక నుంచి ఈ ఏడాది చివర్లో రాబోతున్న మరో సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా పై అంచనాలు భారీగా ఉన్నాయి. అల్లు అరవింద్ సమర్పిస్తున్న ఈ సినిమాపై అంచనాలు పెంచే విధంగా ట్రైలర్ ఆకట్టుకుంది. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో రష్మిక సందడి చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా ఒక మంచి ఫీల్ గుడ్ మూవీ అని, ప్రతి ఒక్కరూ చూడాల్సిన సినిమా అంటూ అల్లు అరవింద్ ఇటీవల ఒక మీడియా సమావేశంలో పాల్గొన్న సమయంలో చెప్పిన విషయం తెల్సిందే. దాంతో ఈ సినిమాపై ఆసక్తి నెలకొంది. రేపు విడుదల కాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు తాజాగా పూర్తి అయ్యాయి. చిత్ర యూనిట్ సభ్యులు తాజాగా సినిమా సెన్సార్ కంప్లీట్ పోస్టర్ ను షేర్ చేయడం ద్వారా మరోసారి అందరి దృష్టిని ఆకర్షించడం జరిగింది. %ూాశ్రీంశీ =ఝుః% – అక్కడ ఛాన్స్ సరే.. టార్గెట్ రీచ్ అవుతుందా లేదా..? రష్మిక మందన్న హీరోయిన్‌గా... లేడీ ఓరియంటెడ్ మూవీ అంటూనే ఈ సినిమాకు సెన్సార్ బోర్డ్ నుంచి యూ/ఎ సర్టిఫికెట్‌ను తీసుకోవడంతో ఇందులో ఉన్న ఆ ఎ కంటెంట్ ఏమై ఉంటుందా అనే చర్చ జరుగుతోంది. సెన్సార్ బోర్డ్ సభ్యులు ఈ సినిమాకి చిన్న చిన్న కట్స్ చెప్పి, కొన్ని డైలాగ్స్‌ను మ్యూట్ చేసి యూ/ఎ సర్టిఫికెట్ జారీ చేయడం జరిగిందని చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా తెలుస్తోంది. సినిమా విషయంలో సెన్సార్ బోర్డ్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వచ్చిందని తెలుస్తోంది. సెన్సార్ కాపీ చూసిన సెన్సార్ బోర్డ్ సభ్యులు సంతృప్తి వ్యక్తం చేసినట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు, ముఖ్యంగా ప్రొడక్షన్ టీం వారు ఆఫ్ ది రికార్డ్ చెబుతున్నారు. సెన్సార్ బోర్డ్ సభ్యులు సైతం భావోద్వేగానికి గురి అయ్యే విధంగా ఈ సినిమాలోని కొన్ని సీన్స్ ఉన్నాయని, దాంతో సినిమా తప్పకుండా ప్రేక్షకులను మెప్పిస్తుందనే విశ్వాసం యూనిట్ సభ్యుల్లో మరింతగా పెరిగింది. రవితేజ.. ఇక నెక్స్ట్ ఇలా ఉండదేమో.. %ూాఃజవతీఅంవఎవత్% అల్లు అరవింద్ సమర్పణలో... నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఈ సినిమాలో నట విశ్వరూపం చూపించినట్లుగా అనిపిస్తోంది. ఒక సింపుల్ గర్ల్ గా రష్మిక కనిపించింది, ఆ తర్వాత పరిణామాల కారణంగా ఆ సింపుల్ గర్ల్ పూర్తిగా మారుతుంది. ఆ క్రమంలో చాలా భావోద్వేగాలు ఉంటాయట. వాటన్నింటిని రష్మిక చక్కగా ప్రదర్శించింది అంటూ వార్తలు వస్తున్నాయి. ఈ మధ్య కాలంలో ఏ లేడీ ఓరియంటెడ్ సినిమాలకు దక్కని ఆధరణ కచ్చితంగా ఈ సినిమాకు దక్కుతుంది అనే విశ్వాసంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన చివరి దశ ప్రమోషన్ జరుగుతోంది. మరికొన్ని గంటల్లో రాబోతున్న ఈ ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ఎలా రష్మిక మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంటుందా లేదా అనేది తెలియాలంటే ఈ కొన్ని గంటలు వెయిట్ చేయాల్సిందే. ప్రమోషన్ సమయంలో అల్లు అరవింద్ చేసిన కామెంట్స్ ఎంత వరకు నిజం అనేది కూడా మరికొన్ని గంటల్లో క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## 15 ఏళ్ళైనా పోరాడుతా..



ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్న పిల్లలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సోషల్ మీడియాలో లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేస్తుందనటంలో సందేహం లేదు. సోషల్ మీడియా వాడకం పెరిగిపోయిన తర్వాత ఎక్కువగా సెలబ్రిటీలను టార్గెట్ గా చేస్తూ వారి వ్యక్తిగత విషయాలను బయటకు తీస్తూ.. కొంతమంది నెటిజన్స్ ట్రోల్స్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ ట్రోల్స్ ని కొంతమంది పట్టించుకుంటే.. మరి కొంత మంది చూసి చూడనట్టు వదిలేస్తారు.. ఇంకొంతమంది గట్టిగా కౌంటర్ ఇస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటారు. అలాంటి వారిలో ప్రముఖ సింగర్ చిన్మయి కూడా ఒకరు. సింగర్ గా, డబ్బింగ్ ఆర్టిస్ట్ గా ఎంతో మంది హీరోయిన్లకు గాత్రదానం చేసిన ఈమె సమాజంలో ఆడవాళ్లకు ఏదైనా సమస్య ఏర్పడితే తన గళం విప్పుతుంది. %ూాశ్రీంశీ =ఝుః% – 'ది గర్ల్‌ఫ్రెండ్' సెన్సార్ రిపోర్ట్ ముఖ్యంగా ఆడవాళ్లకు, చిన్న పిల్లలకు ఏదైనా ఇబ్బందులు తలెత్తినట్లు తన దృష్టికి వస్తే మాత్రం సోషల్ మీడియాలో లెఫ్ట్ అండ్ రైట్ ఇచ్చేస్తుందనటంలో సందేహం లేదు. అందుకే చాలాసార్లు ఆమె ట్రోలింగ్ ఎదుర్కొంటూ ఉంటుంది. అలా ట్రోలింగ్ వచ్చిన ప్రతిసారి కూడా వాటిని తిప్పికొట్టే ప్రయత్నం కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే అలాంటి చిన్మయి తాజాగా తన పిల్లల్ని ఇందులోకి లాగుతూ ట్రోలింగ్ చేయడంపై ఆమె తట్టుకోలేకపోయింది. దీంతో వీసీ సజ్జనార్ ను ఆశ్రయించింది. నిందితుడి పై కఠిన చర్యలు తీసుకోవాలని.. కేసు 15 సంవత్సరాలు నడిచినా తాను ధైర్యంగా ఎదుర్కొంటాను అంటూ చెప్పుకొచ్చింది. మరి అసలు విషయం ఏంటో ఇప్పుడు చూద్దాం. ఓటీటీ యాడ్స్... బాబోయ్ మా వల్ల కావట్లేదు! ఒకవైపు ఈమె భర్త రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన ది గర్ల్ ఫ్రెండ్ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉండగా.. మరొకవైపు కొంతమంది వ్యక్తులు ఆన్లైన్లో చాటింగ్ చేస్తూ చిన్మయిపై విరుచుకు పడడంతో ఆమె ట్రోలింగ్ ఎదుర్కొంటుంది. చిన్మయి మాట్లాడుతూ.." ఒకప్పుడు నిజం మాట్లాడినందుకు తమిళనాడు ఇండస్ట్రీ నన్ను ఏడు సంవత్సరాలు బ్యాన్ చేసింది. అయితే అప్పుడు అందరూ నన్ను దూషించారే కానీ నా కడుపున పుట్టిన పిల్లలను ఏమాత్రం దూషించలేదు. కానీ తెలంగాణలో మాత్రం ఇలాంటి ఆడదానికి పిల్లలు పుడితే ఆ పిల్లలు చచ్చిపోవాలని ఒక వ్యక్తి కామెంట్ చేశాడు. దీనిని నేను ఎప్పటికీ మర్చిపోను. నా జీవితంలో అతడిని క్షమించను. ఇక్కడితో ఈ విషయాన్ని విడిచిపెట్టను" అంటూ సదరు వీడియోలను, కాంటాక్టను హైదరాబాద్ వీసీ సజ్జనార్ కు ట్యాగ్ చేసింది. తాను చట్టబద్ధంగా పోరాడడానికి సిద్ధమని.. ఈ కేసు ఒక 15 సంవత్సరాలు నడిచినా తాను వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాదు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ సంబంధిత నిందితుడిని పట్టుకోవాలని తెలిపారు. ప్రస్తుతం ఈ విషయాలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.

Editor, Printed, Published and Owned by RACHAKONDA CHANDRA SEKHAR RAO , H. NO. 14-15/3, INDIRA GANDHI NAGAR, MANDAL-VELDURTHI, KURNOOL, ANDHRA PRADESH - 518216, Printed at VSAR PUBLICATIONS , 41/1077,SANKARAPURAM, KADAPA, Y.S.R., ANDHRA PRADESH - 516002. E-mail : arunabhumi6@gmail.com. RNI : APTEL/25/A1236, Cell : +91 99899 24749